# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

సంపుటి : 01 సంచిక : 307, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజిలు : 08, వెల రూ. 5రూ/ మంగళవారం -11 - మార్చి - 2025

Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad



విలేకరులు కావలెను

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను. అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948


## ఆ మాట మాత్రం అడగొద్దు: నితిన్ గడ్కరీ



పన్నులు తగ్గించాలని కోరవద్దని పరిశ్రమ వర్గాలకు గడ్కరీ సూచన

పన్నులు తగ్గిస్తే, ఇంకా తగ్గించమని అడుగుతారని వ్యాఖ్య

పన్నులు తగ్గిస్తే పేదలకు సంక్షేమ పథకాలు అందించడం ఇబ్బంది అవుతుందన్న గడ్కరీ

## జర్మనీ విమానాశ్రయాల్లో సమ్మె.. 3400 విమానాలు రద్దు



న్యూఢిల్లీ :: జర్మనీ లోని విమానాశ్రయాల్లో పని చేస్తున్న ఉద్యోగులు ఒక రోజు సమ్మెకు పిలుపునిచ్చారు. దీంతో సోమవారం దేశ వ్యాప్తంగా విమాన ప్రయా ణాలు నిలిచి పోయాయి. ఈ సమ్మె కారణ ంగా13 ఎయిర్ పోర్టుల్లో 3400 విమానాలు రద్దయ్యా యి. అంతేగాక ప్రధాన విమానాశ్రయాలైన మిగతా..2లో

## ముగిసిన ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ల పర్వం

హైదరాబాద్ : : రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల కు నామినేషన్ల గడువు సోమవారం సాయంత్రంతో పూర్త య్యింది. తెలంగాణ లో 5 స్థానాలకు, ఏపీ లో 5 స్థానా లకు గానూ ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలకు మార్చ్ 2న నోటిఫికేషన్ విడుదల అయిన విషయం తెలిసిందే.




## ఎమ్మెల్సీ అభ్యర్థిగా విజయశాంతి నామినేషన్.. హాజరైన సీఎం రేవంత్ రెడ్డి



నామినేషన్ దాఖలు చేసిన విజయశాంతి, అద్దంకి దయాకర్, శంకర్ నాయక్

నామినేషన్ కార్యక్రమానికి హాజరైన రేవంత్ రెడ్డి

సీపీఐ నుండి నెల్లికంటి సత్యం నామినేషన్ దాఖలు

## పిఠాపురం పవన్ కల్యాణ్ అడ్డా... వర్మ వ్యవహారం టీడీపీ అంతర్గత అంశం



2లో

ఎమ్మెల్సీ టికెట్ల కేటాయింపులో వర్మకు నిరాశ

వర్మ చాలా సీనియర్ రాజకీయవేత్త అన్న నాదెండ్ల

గత ఎన్నికల్లో పవన్ కు ఎంతో సహకరించారని వెల్లడి

# అమరావతిలో సంస్థలకు భూకేటాయింపులు

## పాత విధానం మేరకే - మంత్రుల కమిటీ ప్రకటన

**అమరావతి నిర్మాణానికి అయ్యే ఖర్చు... భవిష్యత్తులో అభివృద్ధి చెందిన భూములను అమ్మేసి అప్పులన్నీ కట్టే విధంగా ఈ ప్రాజెక్టు**

- అమరావతిలో సంస్థలకు భూకేటాయింపులపై ఈ సమావేశంలో మంత్రుల కమిటీ చర్చించింది
- గతంలో 131 మందికి భూములు కేటాయించగా...వీటిలో 31 సంస్థలకు కేటాయింపులను కొనసాగుతాయని మంత్రి నారాయణ స్పష్టం
- 16 సంస్థలకు స్థలంతో పాటు పరిధిని మార్చామని మంత్రి తెలిపారు
- "ఏపీ రాజధాని అమరావతే అని ఎన్నికలకు ముందు కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం చెప్పింది
- అమరావతి సెల్ఫ్ సస్టెయినబుల్ ప్రాజెక్టు అని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్
- మంత్రులు నారాయణ, పయ్యావుల కేశవ్, కొల్లు రవీంద్ర, కందుల దుర్గేష్, టీజీ భరత్ సోమవారం భేటీ అయ్యారు



2లో

: ఏపీ రాజధాని అమరావతిలో సంస్థలకు భూకేటాయింపులపై మంత్రుల కమిటీ కీలక నిర్ణయం తీసుకుంది. గతంలో 131 మందికి భూములు కేటాయించగా...వీటిలో 31 సంస్థలకు కేటాయింపులను కొనసాగుతాయని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. రాజధాని అమరావతి భూకేటాయింపులపై గత విధానమే కొనసాగిస్తామని మంత్రులు కమిటీ స్పష్టం చేసింది. మంత్రులు నారాయణ, పయ్యావుల కేశవ్, కొల్లు రవీంద్ర, కందుల దుర్గేష్, టీజీ భరత్ సోమవారం భేటీ అయ్యారు. అమరావతిలో సంస్థలకు భూకే టాయింపులపై ఈ సమావేశంలో మంత్రుల కమిటీ చర్చించింది. ఈ సమావేశం అనంతరం మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడుతూ.. గతంలో 131 మందికి భూములు కేటాయించామని, వాటిలో 31 సంస్థలకు కేటాయింపులను కొనసాగుతాయన్నారు. 2 కంపెనీలకు గతంలో కేటాయించిన విధంగా కాకుండా వేరే చోట స్థలం కేటాయించినట్లు చెప్పారు. 16 సంస్థలకు స్థలంతో పాటు పరిధిని మార్చామని మంత్రి తెలిపారు. మిగతా..2లో

## మంగళగిరిలో ఉచిత ఎలక్ట్రిక్ బస్సులు ప్రారంభించిన మంత్రి నారా లోకేశ్



నారా లోకేశ్ చొరవతో మంగళగిరికి రెండు ఎలక్ట్రిక్ బస్సులు

సీఎస్ఆర్ నిధుల కింద బస్సులు అందించిన మేఘా ఇంజినీరింగ్

ఎయిమ్స్ కు ఒకటి, లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి మరొకటి

అమరావతి : మంగళగిరి నియోజకవర్గ పరిధిలో ఉచిత ఎలక్ట్రిక్ బస్సు సేవలను రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ నేడు ఉండవల్లి నివాసంలో జెండా ఊపి ప్రారంభించారు.

## ఫార్ములా ఈ రేసింగ్ కేసులో ఈ నెల 17న నాకు నోటీసులు ఇస్తారు: కేటీఆర్



- 16వ తేదీన బడ్జెట్‌ను ప్రవేశపెట్టి ఆ తర్వాత నోటీసులు ఇస్తారన్న కేటీఆర్
- ఫార్ములా ఈ రేసింగ్ కేసు ముమ్మాటికీ లొట్టపీసు కేసనని వ్యాఖ్య
- తెలంగాణలో త్వరలో ఉప ఎన్నికలు రాబోతున్నాయని జోస్యం

హైదరాబాద్ : ఫార్ములా ఈ రేసింగ్ కేసులో తనకు మళ్లీ నోటీసులు పంపిస్తారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జోస్యం చెప్పారు.

## 4 శాఖలపై సీఎం రివ్యూ.. కీలక ఆదేశాలు జారీ

అమరావతి : : ఏపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి సూపర్ సిక్స్ పథకాల పై దృష్టి పెట్టిన విషయం తెలిసిందే. ఒక్కొక్కటిగా అమలు చేస్తూ వస్తోంది. మరికొన్ని రోజుల్లో పలు పథకాలను అమలు చేసేందుకు ఇప్పటి నుంచే కసరత్తులు చేస్తోంది. అయితే ఇప్పటికే అమలు చేసిన పథకాలు అమలు, ప్రభుత్వ కార్యక్రమాలపై ప్రజలు ఏమను కుంటున్నారనే అంశంపై సీఎం చంద్రబాబు నాయుడు ప్రతి నెలా తెలుసుకుంటున్నారు. అధికారుల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకుంటున్నారు.



## జగన్ లాగానే కేసీఆర్ కూడానా ?

అమరావతి : ఏపీలో జగన్ చేసినట్లే తెలంగాణా లో కేసీఆర్ చేయబోతున్నారా అంటే ప్రస్తుతానికి అయితే అదే అనిపిస్తోంది అని అంటున్నారు. ఈ ఇద్దరికీ వయసులో రాజకీయ అనుభవంలో తేడా ఉండొచ్చు కానీ ఆలోచనలు వ్యూహాలు ప్రత్యర్థుల విషయంలో వారి విధానాల విషయంలో కొన్ని పోలికలు ఉంటాయని అంటున్నారు. ఈ ఇద్దరూ ఒక పట్టాన రాజీపడరు. తాము అనుకున్నదే చేస్తారు. తమకు ఉన్న ప్రజా బలం మీద అపారమైన నమ్మకం. అదే విధంగా విపక్ష పాత్ర పోషించాలంటే ఇద్దరికీ అంతగా ఇష్టం ఉండటం లేదని అంటున్నారు. తెలంగాణాలో చూసుకుంటే మిగతా..2లో



వివరాలు 2లో..

# కేసీఆర్ అలా చేసి ఉంటే

# ఏపీతో సమస్య వచ్చేది కాదు

- బీఆర్ఎస్ ప్రాజెక్టులు పూర్తి చేసి ఉంటే సమస్య వచ్చి ఉండేది కాదన్న ముఖ్యమంత్రి
- కేసీఆర్‌ను విమర్శించేందుకు ముఖ్యమంత్రి స్థాయి సరిపోదా? అని ప్రశ్న
- ' రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్ర మంత్రిగా ఉన్న కిషన్‌రెడ్డి సహకరించడం లేదు
- నేనే మెట్రో తెచ్చా అంటున్నారు.. ఆ మెట్రో ఎక్కడుందో?: రేవంత్
- పార్టీ మారిన ఎమ్మెల్యేలు ఏం మాట్లాడుతున్నారో తెలియదన్న ముఖ్యమంత్రి

**కేటీఆర్, కిషన్ రెడ్డి కలిసి తిరుగుతున్నారు**



హైదరాబాద్ : తెలంగా ణలో బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ప్రాజెక్టులు పూర్తయి ఉంటే, ప్రస్తుతం నీటి విషయమై ఆంధ్రప్రదేశ్‌తో సమస్యలు తలెత్తేవి కావని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న సమయంలోనే కేసీఆర్‌ను గద్దె దించి తాము అధికారంలోకి వచ్చామని ఆయన స్పష్టం చేశారు. కేసీఆర్‌ను విమర్శిం చేందుకు మిగతా..2లో

## ఆయన వల్లే ఎమ్మెల్సీ ఓటమి.. సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు



2లో

కాంగ్రెస్ పార్టీ తన సిట్టింగ్ స్థానమైన కరీనగర్ గ్రాడ్యుయేట్ సీటును కోల్పోవడంపై సీఎం ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు

సోమవారం సీఎల్పీలో మీడియాతో చిట్ చాట్ నిర్వహించిన రేవంత్ రెడ్డి.. బీఆర్ఎస్, బీజేపీపై మండిపడ్డారు

హైదరాబాద్ : : ఇటీవల తెలంగాణలో జరిగిన రెండు టీచర్, ఒక గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. కాంగ్రెస్ పార్టీ తన సిట్టింగ్ స్థానమైన కరీనగర్ గ్రాడ్యుయేట్ సీటును కోల్పోవడంపై సీఎం ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. హరీష్ రావు బీజేపీకి పూర్తిగా లొంగిపోయాడని సీఎం ఆరోపించారు. ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో దగ్గర ఉండి బీజేపీకి ఓట్లు వేయించాడు. అందుకే ఒడిపోయామని సంచలన వ్యాఖ్యలు చేశారు. సోమవారం సీఎల్పీలో మీడియాతో చిట్ చాట్ నిర్వహించిన రేవంత్ రెడ్డి.. బీఆర్ఎస్, బీజేపీపై మండిపడ్డారు. బీఆర్ఎస్ వాళ్లతో సంబంధం వల్లే భట్టి సమావేశానికి బీజేపీ రాలేదని రేవంత్ రెడ్డి ఆరోపించారు. బీసీ కులగణన తో సామాజిక న్యాయం జరిగిందని, మేము చేసిన కుల గణన వల్లే ఇవాళ అన్నీ పార్టీలు బీసీ లకు ఎమ్మెల్సీ సీట్లు ఇచ్చాయన్నారు.

## ఆ మాట మాత్రం అడగొద్దు: నితిన్ గడ్కరీ

న్యూఢిల్లీ :ధనవంతుల నుంచి పన్నులు వసూలు చేసి పేదల అవసరాలకు వినియోగించడమే ప్రభుత్వం దార్శనికత అని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. జీఎస్టీ, ఇతర పన్నులు తగ్గించాలని కోరవద్దని ఆయన పరిశ్రమ వర్గాలకు సూచించారు. అలా తగ్గిస్తే మరింత తగ్గించమని కోరతారని, ఇది మనుషుల తత్త్వమని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కాబట్టి పన్నులు తగ్గించాలని కోరవద్దని ఆయన అన్నారు. పేదల సంక్షేమం కోసం పథకాలను అమలు చేయడానికి ప్రభుత్వానికి నిధులు అవసరమని వ్యాఖ్యానించారు. పన్నులు తగ్గించాలని తాము ప్రయత్నిస్తున్నప్పటికీ సాధ్యం కావడం లేదని తెలిపారు. పన్నులు తగ్గిస్తే సంక్షేమ పథకాలు అందించడం ఇబ్బందికరంగా మారుతుందని అన్నారు. దేశంలో లాజిస్టిక్స్ ఖర్చు రెండేళ్లలో తొమ్మిది శాతానికి తగ్గుతుందని పరిశ్రమ వర్గాలకు మంత్రి హామీ ఇచ్చారు. లాజిస్టిక్స్ ఖర్చు చైనాలో 8 శాతం కాగా, అమెరికా, ఐరోపా దేశాల్లో 12 శాతంగా ఉందని తెలిపారు. మూలధన పెట్టుబడులను పెంచడం ద్వారా భవిష్యత్తులో దేశంలో మరిన్ని ఉద్యోగాలను సృష్టించవచ్చని వ్యాఖ్యానించారు. భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చడానికి దిగుమతులను తగ్గించి ఎగుమతులను పెంచాల్సి ఉందని ఆయన అన్నారు.

## జర్మనీ విమానాశ్రయాల్లో సమ్మె.. 3400 విమానాలు రద్దు

మొదటి పేజి తరువాయి

ఫ్రాంక్ ఫర్ట్ , మ్యూనిచ్ ఎయిర్ పోర్టుల్లో సైతం కార్యకలాపాలు నిలిచిపోయాయి. దేశంలో అత్యంత రద్దీగా ఉంటే ఫ్రాంక్ ఫర్ట్ ఎయిర్ పోర్టులో 116 విమానాలు రాకపోకలు కొనసాగిస్తుండగా వాటిలో 1054 సర్వీసులు రద్దయ్యాయి. హాంబర్గ్ విమానాశ్రయంలో 300 విమానాలు ఆగిపోయాయి. సుమారు 5లక్షల మంది ప్రయాణికులు ప్రభావితమయ్యారు. బ్రెమెన్, కొలోన్, డార్ట్మండ్, డ్యూసెల్డార్ఫ్, హాంబర్గ్, హనోవర్, లీప్‌జిగ్ విమానాశ్రయాలు కూడా ప్రభావితమయ్యాయి.కార్మికుల వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ వెర్డీ యూనియన్ ఈ సమ్మెకు పిలుపునిచ్చింది. నెలకు 8శాతం జీతాల పెంపు లేదా సుమారు 350 యూరోలు ఎక్కువగా చెల్లించడం, అధిక బోనస్ సెలవుల పెంపు వం టివి ఉన్నాయి.అయితే ఎప్పటి నుంచో ఈ డిమాండ్ చేస్తున్నా యాజమాన్యాలు న్నాయి. అయితే ఎప్పటి నుంచో ఈ డిమాండ్ చేస్తున్నా యాజమాన్యాపట్టించుకోలేదని అందుకే సమ్మెకు దిగామని వెర్డీ యూనియన్ పేర్కొంది. 'ప్రభుత్వ రంగ ఉద్యోగుల కోసం జరుగుతున్న సమిష్టి చర్చలలో యాజమాన్యాలు ఇంకా ఎటువంటి ప్రతిపాదన అందించలేదు. మా చట్టబద్ధమైన డిమాండ్లను నెరవేర్చడానికి సుముఖత చూపలేదు. అందుకే ముందస్తు హెచ్చరికగా సమ్మెకు దిగాం' అని తెలిపింది. తమ సమస్యలను పరిష్కరించకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించింది.

## ముగిసిన ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ల పర్వం

మొదటి పేజి తరువాయి

కాగా తెలంగాణలో కాంగ్రెస్ , బీఆర్ఎస్ ఎమ్మెల్యేల సంఖ్యాబలమ ఆధారంగా కాంగ్రెస్ కు 4 స్థానాలు దక్కగా.. బీఆర్ఎస్ కు ఒక స్థానం దక్కింది. అయితే పొత్తులో భాగంగా తమ 4 స్థానాల్లో ఒకదానిని సీపీఐ కి కేటాయిస్తున్నట్టు కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయం తీసుకుంది. కాగా కాంగ్రెస్ తరపున విజయశాంతి, అద్దంకి దయాకర్, కేతావత్ శంకర్ నాయక్ లు బరిలో ఉండగా.. వీరి మిత్రపక్షం సీపీఐ తరపున నెల్లికంటి సత్యం పేరును ఖరారు చేసింది ఆ పార్టీ. ఇక గులాబీ పార్టీ తరపున దాసోజు శ్రవణ్ కుమార్ పేరును ప్రకటించారు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్. వీరితోపాటు చలిక చంద్రశేఖర్, భోజరాజ్ కోయాల్కర్, జాజుల భాస్కర్, కంటే సాయన్నలు ఇండిపెండెంట్ గా పోటీ చేస్తున్నారు. ఈ 11 మంది అభ్యర్థులు నేడు నామినేషన్ దాఖలు చేశారు. ఇక ఏపీలో కూటమికి ఉన్న ఎమ్మెల్యేల సంఖ్యా బలాన్ని బట్టి 5 స్థానాలు దక్కగా.. అందులో ఒక స్థానాన్ని జనసేన కు మరో స్థానాన్ని బీజేపీ కి కేటాయించి, మిగిలిన మూడు స్థానాలకు అభ్యర్థుల పేర్లను వెల్లడించింది టీడీపీ . టీడీపీ నుంచి కావాలి గ్రీష్మ, బీద రవిచంద్ర, బీటీ నాయుడు పేర్లను ప్రకటించగా.. జనసేన తరపున కొణిదెల నాగబాబు, బీజేపీ తరపున సోము వీర్రాజు బరిలో ఉన్నారు. ఈ ఎన్నికలకు ఈనెల 20న పోలింగ్ జరగనుండగా.. అదే రోజు సాయంత్రం ఓట్ల లెక్కింపు జరుపుతారు .

### ఫార్ములా ఈ రేసింగ్ కేసులో ఈ నెల 17న నాకు నోటీసులు ఇస్తారు: కేటీఆ

మొదటి పేజి తరువాయి

ఈ నెల 16వ తేదీన అసెంబ్లీలో బడ్జెట్‌ను ప్రవేశపెట్టి, 17న తనకు నోటీసులు ఇస్తారని ఆయన అన్నారు. తనను విచారణకు పిలిచి నాటకాలు ఆడే అవకాశముందని, ఫార్ములా రేసింగ్ కేసు ముమ్మాటికీ లొట్టపీసు కేసే అన్నారు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా దాసోజు శ్రవణ్ నామినేషన్ వేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన కేటీఆర్ మాట్లాడుతూ, ఫార్ములా ఈ రేసింగ్ పోటీలకు రూ. 45 కోట్లు ఖర్చు చేస్తే తప్పు అని చెప్పారని, మరి అందాల పోటీలకు రూ.200 కోట్లు ఎలా ఖర్చు చేస్తున్నారని ప్రశ్నించారు. మిస్ వరల్డ్ పోటీలతో రాష్ట్రానికి జరిగే లాభమేమిటని ఆయన ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒలింపిక్స్ పెడతానని చెబుతున్నారని, అందుకు లక్ష కోట్ల రూపాయలు ఖర్చు చేయాల్సి ఉంటుందని వ్యాఖ్యానించారు. తెలంగాణలో త్వరలో ఉప ఎన్నికలు రాబోతున్నాయని కేటీఆర్ జోస్యం చెప్పారు. ఉప ఎన్నికలు రాబోతున్నందునే ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలకు దూరంగా ఉన్నట్లు చెప్పారు. ఉన్న బలంతోనే ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు చెప్పారు. అప్పుల విషయంలో రేవంత్ రెడ్డి పదేపదే అబద్ధాలు చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బడ్జెట్ సమావేశాలు అబద్ధాలు, బుకాయింపులతో సాగుతున్నాయని అన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థిగా విజయశాంతి నామినేషన్..
# హాజరైన సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్ : తెలంగాణలో కాంగ్రెస్ ఎమ్మెల్యేల కోటా ఎమ్మెల్సీ అభ్యర్థులుగా విజయశాంతి, అద్దంకి దయాకర్, శంకర్ నాయక్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హాజరయ్యారు. శాసనసభలో ఎమ్మెల్యేల సంఖ్యా బలాన్ని బట్టి కాంగ్రెస్‌కు నాలుగు, బీఆర్ఎస్‌కు ఒక ఎమ్మెల్సీ దక్కనున్నాయి. తమకు వచ్చే నాలుగు సీట్లలో పొత్తు ధర్మం ప్రకారం కాంగ్రెస్ ఒక ఎమ్మెల్సీ స్థానాన్ని సీపీఐకి కేటాయించింది. సీపీఐ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నెల్లికంటి సత్యం నామినేషన్ దాఖలు చేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో సీపీఐతో కాంగ్రెస్ పొత్తు పెట్టుకుంది. తమకు రెండు అసెంబ్లీ స్థానాలు కేటాయించాలని సీపీఐ కోరగా, కొత్తగూడెం మాత్రమే కేటాయించింది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఒక సీటును కేటాయిస్తామని హామీ ఇచ్చింది. ఈ హామీ మేరకు ఈ సీటును కేటాయించింది.

## పిఠాపురం పవన్ కల్యాణ్ అడ్డా...
# వర్మ వ్యవహారం టీడీపీ అంతర్గత అంశం

అమరావతి : ఆయనంటే తమకు గౌరవం ఉందని స్పష్టీకరణ వర్మకు చెక్ పెట్టేందుకు దొరబాబును పార్టీలోకి తీసుకున్నారన్న వాదన నిజం కాదని వివరణ పిఠాపురం టీడీపీ మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మకు ఎమ్మెల్సీ టికెట్ దక్కకపోవడం చర్చనీయాంశంగా మారిన నేపథ్యంలో, జనసేన పీఏసీ చైర్మన్, మంత్రి నాదెండ్ల మనోహర్ స్పందించారు. వర్మ గారు చాలా సీనియర్ రాజకీయవేత్త అని వెల్లడించారు. ఆయన కూడా సుదీర్ఘమైన రాజకీయ ప్రయాణం చేశారని, గతంలో ఎన్నో ఇబ్బందులు పడిన విషయం మనందరం చూశామని వివరించారు. అయితే, పదవులు ఎవరికి కేటాయిస్తారనేది ఆయా పార్టీల అధిష్ఠానాలు నిర్ణయం తీసుకుంటాయని నాదెండ్ల స్పష్టం చేశారు. వర్మ విషయం కూడా టీడీపీ అంతర్గత వ్యవహారమని పేర్కొన్నారు. గత ఎన్నికల్లో ఆయన పవన్ కల్యాణ్ కు ఎంతో సహకరించారని... ఆయనపై తమకు గౌరవం ఉందని, ఆయనకు సముచిత గౌరవం దక్కాలని కోరుకుంటున్నామని తెలిపారు. పవన్ కల్యాణ్ కూడా... అవకాశం ఉంటే తాను పదవి తీసుకోకుండా ఇతరులకు పదవిని ఇచ్చే వ్యక్తి అని నాదెండ్ల కొనియాడారు. ఇక పెండెం దొరబాబు ఇటీవల జనసేనలో చేరడంపై ఓ మీడియా ప్రతినిధి అడిగిన ప్రశ్నకు నాదెండ్ల ఆసక్తికర సమాధానం ఇచ్చారు. వర్మకు చెక్ పెట్టడానికే దొరబాబును పార్టీలోకి ఆహ్వానించారా? అని ఆ రిపోర్టర్ ప్రశ్నించగా... అలాంటిదేమీ లేదని నాదెండ్ల మనోహర్ బదులిచ్చారు. "దొరబాబు గారు ఎన్నికల ముందే పార్టీలోకి వద్దామని అనుకున్నారు. కానీ కొన్ని కారణాల వల్ల రాలేకపోయారు. ఆయన మా కుటుంబంలో ఒకరిగా ఉండే వ్యక్తి... ఎంతో సౌమ్యుడు.... అటువంటి ఆలోచనలేవీ లేవు... చెక్ పెట్టాల్సినంత అవసరం ఏముంది? ఇది పవన్ కల్యాణ్ గారి నియోజకవర్గం... ఇక్కడ ఎవరికి చెక్ పెడతామండీ? కంప్లీట్ గా పిఠాపురం అనేది పవన్ కల్యాణ్ అడ్డా... ఇక దాని గురించి ఆలోచించాల్సిన అవసరంలేదు" అని నాదెండ్ల వివరించారు.

## మంగళగిరిలో ఉచిత ఎలక్ట్రిక్
## బస్సులు ప్రారంభించిన మంత్రి నారా లోకేశ్

మొదటి పేజి తరువాయి

సుదూర ప్రాంతాల నుంచి ఎయిమ్స్ హాస్పిటల్, పానకాల లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి వచ్చే ప్రజలు రాకపోకలకు ఇబ్బంది పడుతున్న విషయం మంత్రి లోకేశ్ దృష్టికి వచ్చింది. సీఎస్ఆర్ నిధుల నుంచి బస్సులను సమకూర్చాల్సిందిగా మేఘా ఇంజనీరింగ్ %ఉ% ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ను మంత్రి లోకేశ్ అభ్యర్థించారు. లోకేశ్ విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించిన %వీజు×ూ% ఫౌండేషన్ రూ.2.4 కోట్ల విలువైన రెండు అత్యాధునిక %హ్రీవవీతీు% 7 మీటర్ల ఎలక్ట్రిక్ బస్సులను అందజేసింది. ఈ బస్సుల్లో ఒకటి మంగళగిరి బస్టాండు నుంచి ఎన్ఆర్ఐ జంక్షన్, డీజీపీ ఆఫీసు మీదుగా ఎయిమ్స్ కు నడుస్తుంది. మరొకటి మంగళగిరి బస్టాండు నుంచి ఎన్ఆర్ఐ జంక్షన్ మీదుగా పానకాలస్వామి గుడివరకు నడుస్తుంది. ఎయిమ్స్ కు వెళ్లే బస్సు ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు... పానకాలస్వామి ఆలయానికి వెళ్లే బస్సు ఉదయం 7 నుంచి రాత్రి 8 గంటల వరకు ప్రయాణీకులకు ఉచితంగా సేవలందిస్తుంది. ప్రతి బస్సు 18 మంది ప్రయాణికుల సామర్థ్యంతో సింగిల్ ఛార్జింగ్ తో 150 కి.మీ. వరకు నడుస్తుంది. ఈ బస్సులు డిజిటల్ ఇన్ స్ట్రుమెంట్ ప్యానెళ్లు, ఎలక్ట్రానిక్ హైడ్రాలిక్ పవర్ స్టీరింగ్ , రియల్-టైమ్ వెహికల్ ట్రాకింగ్ సిస్టమ్స్ , రివర్స్ పార్క్ అసిస్ట్ సిస్టమ్స్ వంటి అత్యాధునిక సౌకర్యాలతో భద్రతా ప్రమాణాలు కలిగి ఉంటాయి. ఈ కార్యక్రమంలో ఒలెక్ట్రా గ్రీన్‌టెక్ లిమిటెడ్ ఛైర్మన్ %ఉ% మేనేజింగ్ డైరెక్టర్ %ఖ.ఎ%. ప్రదీప్, ఎయిమ్స్ డైరక్టర్ శాంతా సింగ్, డిప్యూటీ డైరక్టర్ శశికాంత్, లక్ష్మీనరసింహస్వామి ఆలయ కార్యనిర్వహణాధికారి ఏ. కోటిరెడ్డి, టీటీడీ బోర్డు మెంబర్ తమ్మిశెట్టి జానకీదేవి, పద్మశాలి కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ అలా చేసి ఉంటే ఏపీతో సమస్య వచ్చేది కాదు

మొదటి పేజి తరువాయి

ముఖ్యమంత్రి స్థాయి సరిపోదా అని ఆయన ప్రశ్నించారు. మంద కృష్ణ మాదిగ అంటే తనకు గౌరవం ఉందని ముఖ్యమంత్రి తెలిపారు. అయితే, పోటీ పరీక్షల ఫలితాలకు, రిజర్వేషన్లకు ఎటువంటి సంబంధం లేదని ఆయన తేల్చి చెప్పారు. మంద కృష్ణ మాదిగ బీజేపీ నాయకుడిలా మాట్లాడితే ఎలా అని ప్రశ్నించారు. గతంలో ఎప్పుడో విడుదలైన నోటిఫికేషన్లకు ఎస్సీ వర్గీకరణ అంశం వర్తించదని గుర్తించాలని సూచించారు. ఏదైనా చేయాలని చూస్తే న్యాయపరమైన చిక్కులు వస్తాయని ఆయన హెచ్చరించారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలు ఏం మాట్లాడుతున్నారో తనకు తెలియదని ముఖ్యమంత్రి అన్నారు. కేటీఆర్, కిషన్ రెడ్డి కలిసి తిరుగుతున్నారని ఆయన ఆరోపించారు. ప్రాజెక్టులకు బడ్జెట్‌లో పరిమితమైన కేటాయింపులు ఉంటాయని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. అందుకే కేంద్ర ప్రభుత్వాన్ని నిధులు అడుగుతున్నట్లు ఆయన తెలిపారు. గతంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన హామీ మేరకు నిధులు ఇవ్వాలని కోరుతున్నట్లు ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. 39 సార్లు కాకుంటే 99 సార్లు ఢిల్లీకి వెళతామని, నిధుల కోసం వెళితే తప్పేమిటని ఆయన ప్రశ్నించారు.

నేనే మెట్రో తెచ్చా అంటున్నారు.. ఆ మెట్రో ఎక్కడుందో?:


రేవంత్

కేంద్ర మంత్రి, తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్‌రెడ్డిపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సెటైర్లు వేశారు. కిషన్‌రెడ్డి.. మెట్రో తానే తెచ్చానని చెప్పుకుంటున్నాడని, ఆయన తెచ్చిన మెట్రో ఎక్కడుందో తనకైతే తెలియదంటూ చమత్కరించారు రేవంత్. మీడియాతో చిట్ చాట్ లో భాగంగా రేవంత్ మాట్లాడారు. ' రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్ర మంత్రిగా ఉన్న కిషన్‌రెడ్డి సహకరించడం లేదు. తెలంగాణకు నిధులు తెస్తే ఆయనకు సన్మానం చేస్తాం. ఇటీవల అఖిల పక్షం సమావేశం నిర్వహిస్తే కిషన్‌రెడ్డి సికింద్రాబాద్ లో ఉండి రాలేదు. కేంద్ర మంత్రి మనోహర్ లాల్ కట్టర్ హైదరాబాద్ కు వచ్చేది కూడా కిషన్‌రెడ్డికి తెలియదా?, ఈటల వచ్చారు.. కానీ కిషన్‌రెడ్డి రాలేదు. మెట్రో నేనే తెచ్చానని కిషన్‌రెడ్డి అంటారు. నాకైతే జైపాల్ రెడ్డి తెచ్చిన మెట్రో కన్పిస్తోంది కానీ కిషన్‌రెడ్డి తెచ్చిన మెట్రో ఎక్కడుంది?,రీజనల్ రింగ్ రోడ్డు ఇచ్చామని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు.. అదే ఇవ్వమని అంటున్నాం. అన్ని రాష్ట్రాలను కేంద్రం సమానంగా చూడటం లేదు. భూసేకరణ అడ్డుకుంటుంది ఈటల, లక్ష్మణ్. ప్రాజెక్టులు ముందుకు వెళ్ళకుండా అడ్డుకుంటుంది రాష్ట్ర బీజేపీ నేతలే. మూసీకి నిధులు తెస్తే కిషన్‌రెడ్డికి సన్మానం చేసి గండపిండేరం తొడుగుతాను. సబర్మతి, యమునా, గంగా ప్రక్షాళనకు నిధులు ఇస్తున్న కేంద్రం మూసీకి ఎందుకు ఇవ్వడం లేదు? అని రేవంత్ ప్రశ్నించారు.ఇక రేవంత్ తన ఢిల్లీ పర్యటనపై కూడా మాట్లాడారు. ఢిల్లీకి 39 సార్లు కాదు 99 సార్లు వెళ్తాను. ఢిల్లీకి వెళ్లిన ప్రతిసారి రాష్ట్రానికి కావాల్సినవి తెచ్చుకుంటా. రాష్ట్రానికి కావాల్సిన అనేక అంశాలను క్లియర్ చేసుకొని వచ్చాను. కుల గణన ప్రభావమే అన్ని పార్టీలు బీసీలకు టికెట్లు ఇచ్చాయి. హరీష్ రావు మోసం వల్లే గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో ఓడిపోయాం' అని రేవంత్ పేర్కొన్నారు.

# 4 శాఖలపై సీఎం రివ్యూ.. కీలక ఆదేశాలు జారీ

మొదటి పేజి తరువాయి



ఇందులో భాగంగా సీఎం చంద్రబాబు నాయుడు నాలుగు శాఖపై సమీక్ష నిర్వహించారు. వివిధ పథకాల అమలులో లబ్దిదారుల నుంచి సేకరించిన సమాచారం ఆధారంగా అధికారులతో రివ్యూ నిర్వహించారు. ప్రభుత్వ సేవల్లో నాణ్యత పెంచడం, ప్రజలు సంతృప్తి చెందేలా కార్యక్రమాల అమలు ప్రధాన లక్ష్యంగా పని చేయాలని అధికారులకు సీఎం సూచించారు. ఈ వారం రెవెన్యూ సర్వీసులు, ఆసుపత్రుల్లో సేవలు, దేవాలయాలు, మున్సిపల్ శాఖలోని సేవల్లో వచ్చిన రిపోర్టులపై చంద్రబాబు సమీక్షించారు. పదేపదే ఫిర్యాదులు వస్తున్న విభాగాల్లో బాధ్యులను గుర్తించి మార్పు వచ్చేలా చూడాలని అధికారులను ఆదేశించారు. కిందిస్థాయి ఉద్యోగులు, అధికారులకు ఉన్నతాధికారులు కౌన్సిలింగ్ నిర్వహించడం ద్వారా సేవలు మెరుగుపరచాలని సూచించారు. ప్రభుత్వ శాఖల్లో అవినీతి విషయంలో ఏమాత్రం సహించవద్దన్నారు. కరెప్షన్ అనేది ఒక జబ్బులాంటిదని, దాన్ని పూర్తిగా నివారించాల్సిందేనని అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు.

## అమరావతిలో సంస్థలకు భూకేటాయింపులు పాత విధానం మేరకే - మంత్రుల కమిటీ ప్రకటన

మొదటి పేజి తరువాయి

"ఏపీ రాజధాని అమరావతే అని ఎన్నికలకు ముందు కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం చెప్పింది. దీంతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అమరావతిపై దృష్టి పెట్టాం. 2014-19లో రాజధాని నిర్మాణం కోసం అమరావతి రైతులు దాదాపు 34 వేల ఎకరాలు ఇచ్చారు. అప్పట్లో రాజధాని నిర్మాణానికి రూ.43 వేల కోట్ల విలువైన పనులకు టెండర్లు పిలిచాం. రాజధాని పరిధిలో రహదారులు కూడా చేపట్టాం. సుమారు రూ.9 వేల కోట్ల వ్యయంతో పనులు చేపట్టాం. 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ కక్ష సాధింపుతో మూడు రాజధానుల పేరిట మూడు ముక్కలాట ఆడింది" - మంత్రి నారాయణ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 8 నెలలు కష్టపడి న్యాయపరమైన చిక్కులను పరిష్కరించామని మంత్రి నారాయణ అన్నారు. రూ.48 వేల కోట్లకు టెండర్లు పిలిచామని, వాటిని ఓపెన్ చేశామన్నారు. రెండు రోజుల్లో ఒప్పంద ప్రక్రియ పూర్తవుతుందన్నారు. ఒప్పందాల మేరకు ఆయా సంస్థలు పనులు ప్రారంభిస్తాయని మంత్రి తెలిపారు.

ఖజానాపై భారం పడకుండా - మంత్రి పయ్యావుల

అమరావతి సెల్ఫ్ సస్టెయినబుల్ ప్రాజెక్టు అని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. రాజధానికి గరిష్టంగా నిధులను సీఆర్డీఏ సమకూర్చుకునేలా ఈ ప్రాజెక్టును డిజైన్ చేశామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి అవసరమైన మేరకు మద్దతు ఉంటుందన్నారు. అది కూడా బయట సంస్థల ద్వారా రుణ సదుపాయం రూపంలో నిధులను సమకూర్చి ఇస్తున్నామన్నారు. అమరావతి నిర్మాణానికి అయ్యే ఖర్చు... భవిష్యత్తులో అభివృద్ధి చెందిన అనంతరం భూములను అమ్మేసి అప్పులన్నీ కట్టే విధంగా ఈ ప్రాజెక్టును రూపొదించామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఖజానాపై భారం పడకుండా తగిన చర్యలు తీసుకున్నామన్నారు. అమరావతి కట్టాలంటే రూ.లక్షల కోట్లు కావాలని మాజీ సీఎం జగన్ అనేవారని, కూటమి ప్రభుత్వం రూ.లక్షల కోట్లు ఖర్చు చేయడంలేదన్నారు. సీఆర్డీఏ ద్వారా నిధుల సమీకరించి, అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామన్నారు.



అమరావతి రుణాలపై కేంద్రం స్పష్టత

ఏపీ రాజధాని అమరావతి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందిస్తుందని కేంద్ర ఆర్థికశాఖ తెలిపింది. రాజధానికి రుణాలు సమకూర్చేందుకు తగిన సహకారాలు అందిస్తుందని తెలిపింది. అమరావతి నిర్మాణం కోసం ప్రపంచ బ్యాంకు, ఏడీబీ ఇచ్చే రుణాలు రాష్ట్ర అప్పుల పరిమితిలోకి రావని కేంద్ర ఆర్థిక శాఖ స్పష్టం చేసింది. ఈ రుణాలను ఏపీ అప్పుల పరిమితిలోకి లెక్కించకూడదని నిర్ణయించినట్లు వెల్లడించింది. లోక్‌సభలో వైసీపీ ఎంపీ అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు.

# జగన్ లాగానే కేసీఆర్ కూడానా ?

మొదటి పేజి తరువాయి

మాజీ సీఎం కేసీఆర్ గత ఏడాది జరిగిన బడ్జెట్ సమావేశాలలో ఒకసారి మెరిసారు. ఆ తరువాత ఆయన మళ్ళీ రాలేదు. ఈ మధ్యలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి సందర్భంగా తెలంగాణా అసెంబ్లీ ప్రత్యేకంగా సమావేశం జరిపినా కేసీఆర్ హాజరు కాలేదు. మన్మోహన్ సింగ్ కేబినెట్ లో కొన్నాళ్ళ పాటు మంత్రిగా కేసీఆర్ పనిచేశారు. ఆయన ప్రధానిగా ఉండగానే తెలంగాణా రాష్ట్రం వచ్చింది. అందుకేనా ఆయన వస్తారు అనుకున్నా హాజరు కాలేదు. స్పీకర్ స్వయంగా రమ్మని ఫోన్ లో కోరినా రాలేదు. ఇక ఇపుడు చూస్తే ఈ నెల 12 నుంచి తెలంగాణా అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఈ సమావేశాలకు కేసీఆర్ హాజరవుతారా అంటే ప్రస్తుతం జరుగుతున్న ప్రచారం బట్టి చూస్తే రావచ్చు అని అంటున్నారు. కేసీఅర్ గత ఏడాది చేసినట్లుగానే సభకు ఒక రోజు వచ్చి కొంత సేపు కూర్చుని ఆ మీదట ఆయన మీడియా పాయింట్ వద్ద తాను చెప్పాల్సింది చెప్పేసి వెళ్ళిపోతారు అని అంటున్నారు నిజానికి కేసీఅర్ సభకు హాజరు కావాలని అధికార కాంగ్రెస్ కోరుతోంది. ఆయన పదేళ్ళ పాలన తీరుని సభలోనే ఎండగడతామని అంటోంది. కేసీఆర్ కూడా సమాధానం చెప్పుకోవచ్చని అంటోంది. అయితే కేసీఆర్ మాత్రం రేవంత్ రెడ్డి సీఎం గా ఉన్న సభలో హాజరు కాకూడని భావిస్తున్నారు అని అంటున్నారు. అంతే కాకుండా తనను నేరుగా టార్గెట్ చేస్తూ విమర్శలు చేస్తూంటే సభలో ఉండాల్సిన అవసరం ఉందా అని అంటున్నారు. మరో వైపు చూస్తే కనుక ఏపీలో జగన్ కూడా బడ్జెట్ సెషన్ లో ఒక్క రోజే హాజరు అయి సభ నుంచి వెళ్ళిపోయారు. ఆయన కూడా గత ఏడాది ఇదే విధంగా చేశారు. జగన్ కూడా సభలో ఉండేందుకు ఇష్టపడటం లేదు. జగన్ సభకు వస్తే ఆయన అయిదేళ్ళ పాలన మీద ఎండగట్టాలని కూటమి ప్రభుత్వం చూస్తోంది. కానీ జగన్ వారికి ఆ చాన్స్ ఇవ్వడంలేదు. ప్రతిపక్ష హోదా ఇస్తేనే సభకు అని అంటున్నారు. ఆ హోదా ఎటూ ఇవ్వరనే తెలిసి ఆయన ఈ మెలిక పెట్టారని అంటున్నారు. ఇలా జగన్ సభకు హాజరు కాకపోవడానికి తప్పు అంతా అధికార కూటమి మీదనే పెడుతున్నారు. కానీ తాము అలా ఇవ్వలేమని అధికార పార్టీ చెబుతోంది. సో జగన్ కూడా విపక్షంలో కూర్చోవడానికి ఇబ్బంది పడుతున్నారని అంటున్నారు. కేసీఆర్ విషయం తీసుకుంటే ఆయనకు ప్రధాన ప్రతిపక్ష హోదా అయితే ఉంది. కానీ ఆయన సభకు రావడం లేదు. తనకంటే వయసులో చిన్న వారు అయిన రేవంత్ రెడ్డి సభలో ఉండడం తనను కాంగ్రెస్ నాయకులు లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేస్తారని ఆలోచించే తప్పుకుంటున్నారని చెబుతున్నారు. ఇవన్నీ చూస్తూంటే కేసీఆర్ జగన్ ఒకే విధమైన ఆలోచనలతోనే ప్రయాణం చేస్తున్నారు అని అంటున్నారు. తెలుగునాట రెండు చోట్లా ప్రధాన ప్రతిపక్ష నాయకులు లేకుండా సభలు జరుగుతున్నాయి. దాంతో చప్పగా ఉంటున్నాయని అంటున్నారు.



# ఆయన వల్లే ఎమ్మెల్సీ ఓటమి.. సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

మొదటి పేజి తరువాయి

ఆ ముగ్గురు తీన్మార్ డ్యాన్సులు:

రైతులు బాధ పడుతున్నారు అని తెలియగానే కేసీఆర్ , కేటీఆర్, హరీష్ రావులు తీన్మార్ డాన్స్ లు వేసి పైచాచిక ఆనందం పొందుతున్నారని సీఎం దుయ్యబట్టారు. తెలంగాణలో శవాలు చేస్తే బీఆర్ఎస్ నేతలు పైశాచిక ఆనందం పొందుతున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఎస్ఎల్బీసీని పడావ్ పెట్టి కాళేశ్వరం కట్టిందని ఆరోపించారు. కరువు అంటున్నారు పండిన పంట నివేదిక చూసి మాట్లాడాలి తప్ప పిచ్చి మాటలు మాట్లాడడం ఎందుకన్నారు. గతంలో రెండో పంట 35లక్షల ఎకరాలు వేశారు. కానీ ఇప్పుడు మొదటి సారి రాష్ట్రంలో 55 లక్షల ఎకరాలలో రైతులు పంటలు వేశారని చెప్పారు.

కిషన్ రెడ్డి చర్చకు సిద్ధమా?

తెలంగాణ అభివృద్ధి, కేంద్ర ప్రభుత్వ నిధులపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చర్చకు సిద్ధం కావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చాలెంజ్ చేశారు. ఆ చర్చకు నేను, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వస్తామని కేంద్రం ఇచ్చిన నిధులపై చర్చిద్దామన్నారు. కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్రం నుండి ఎన్ని పన్నులు కట్టాం, వాళ్లు ఎన్ని ఇచ్చారో లెక్క తేలుద్దామన్నారు. ఒక వేళ అధిక నిధులు ఇచ్చినట్లు నిరూపిస్తే కిషన్‌రెడ్డికి సన్మాసం చేస్తామన్నారు. ఆర్ఆర్ఆర్ భూసేకరణ చేపట్టవద్దని ఓ వైపు బీజేపీ ఎంపీలు ఈటల రాజేందర్, లక్షణ్ ఆందోళనలు చేస్తూ అడ్డుపడుతూ మళ్లీ వాళ్లే భూసేకరణ చేయట్లేదని విమర్శిస్తున్నారని మండిపడ్డారు. ఆర్ఆర్ఆర్ ప్రాజెక్టును పూర్తి చేయాల్సిన బాధ్యత కేంద్రానిదేనన్నారు. రింగ్ ఉంటేన రింగ్ రొడ్డు అంటారని సగం పూర్తి చేసిన వాటిని రింగ్ రోడ్డు అనరని కిషన్ రెడ్డికి సెటైర్ వేశారు. మోడీ రీజినల్ రింగ్ రోడ్డు ఇస్తున్నాం అన్నారు. మరి ఎక్కడ ఉందని ప్రశ్నించారు. భట్టి విక్రమార్క అఖిలపక్షానికి ఆహ్వానిస్తే బీజేపీ నాయకులు ఎందుకు దుమ్మా కొట్టారు. కేంద్ర మంత్రి మనోహర్ లాల్ కట్టర్ సమావేశానికి కిషన్ రెడ్డి ఎందుకు రాలేదని నిలదీశారు. మోడీ బుల్లెట్ ట్రైన్ గుజరాత్ కి ఇచ్చారు మరి తెలంగాణ కు ఎందుకు ఏమీ ఇవ్వడం లేదని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి వచ్చాకే కాజీపేట కొచ్ ఫ్యాక్టరీ వచ్చిందన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం 39 సార్లు కాదు అవసరం అయితే 99 సార్లు ఢిల్లీకి వెళ్తామన్నారు.

**కేసీఆర్ కు ఆ స్థాయి లేదు:**



కేసీఆర్ చెల్లని రూపాయి అని ఆయన గురించి మాట్లాడటం వృథా అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ' కేసీఆర్ స్థాయికి కాంగ్రెస్‌లో ఎవరూ సరిపోరని. వాళ్ల పిచ్చి మాటలు, పనికిమాలిన దూషణలు, కారుకూతలు వినడానికి కేసీఆర్ రావద్దనేది కొడుకుగా తన అభిప్రాయమని కేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు సీఎం కౌంటర్ ఇచ్చారు. కేసీఆర్ ను బండకేసి కొట్టి ఓడించింది నేను. తండ్రి కొడుకులకు బలుపు తప్ప ఏమీ లేదు. డ్రగ్స్ పార్టీలు దొరకడం కేటీఆర్ స్టెచరా? కేటిఆర్ అన్నట్లు నిజంగానే అసెంబ్లీకి వచ్చే స్థాయి కేసీఆర్ కు లేదు అన్నారు. కేటీఆర్ ఓ పిచ్చోడు.. ఏదేదో మాట్లాడతాడు. అతడు క్రిమినల్స్ కేసులకు భయపడరు. భయపడే వ్యక్తే అయితే నేరాలు చేయడని హాట్ కామెంట్స్ చేశారు. తెలంగాణ ప్రయోజనాల కోసం ఎన్నిసార్లైనా డిల్లికి వెళ్తానన్నారు. డీలిమిటేషన్ కోసం భట్టి విక్రమార్క అధ్యక్షతన కమిటీ వేసినట్లు చెప్పారు.

# సురక్షిత మాతృత్వ అభయాన్, కార్యక్రమం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,,



బుక్కరాయసముద్రం ( జనం రిపోర్టర్ ) : నందు ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభయాన్ కార్యక్రమం కు మండలంలో ఉన్నటువంటి హై రిస్క్ గర్భవతులు 150 మంది కు ఉచిత చికిత్సను ,పరీక్షలను సలహాలను ఇవ్వడం జరిగింది. వారికి గర్భస్థ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, రక్తహీనత గురించి, పోషకాలు ఏ విధంగా గర్భం దాల్చిన సమయంలో తీసుకోవాలో వాటి ప్రయోజనాలు ఏంటో వైద్యాధికారి తెహరునీసా గారు తెలియజేశారు. తర్వాత అవసరమైన గర్భవతులకు ఉచిత స్కానింగ్ పరీక్షలకు రాసి పంపడం జరిగింది. అలాగే వారికి రక్త పరీక్షలు ,బీపీ, షుగర్ వంటి వ్యాధి నిర్ధారణ పరీక్షలు అందరికీ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంకు హాజరైన గర్భవతులకు మరియు మిగతా సిబ్బంది కూడా పసుపుల బ్రదర్స్ వారు గౌరవ ఎం ఎల్ ఏ బండారు శ్రావణి గారి ఆధ్వర్యంలో భోజన సదుపాయం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది సిహెచ్ ఓ మోహన్ రావు , పి హెచ్ఎన్ చిన్నమ్మ, నాగలక్ష్మి సూపర్వైజర్ జానీ రాజ్, ల్యాబ్ టెక్నీషియన్ శ్రీనివాసులు , ఫార్మసిస్ట్ భాష మిగతా ఎం ఎల్ హెచ్ పి లు ఆశా వర్కర్లు సచివాలయ ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

# కుట్టు శిక్షణకు దరఖాస్తు చేసుకోవాలి

రేపల్లె. ( జనం రిపోర్టర్ ) : రాష్ట్ర ప్రభుత్వం 2024- 25 వ వార్షిక పాన ప్రణాళిక లో భాగంగా బీసీ కాపు ఈ డబ్ల్యూ ఎస్ కులములుని ఉన్న కాపు రెడ్డి క్షత్రియ ఆర్యవైశ్య బ్రాహ్మణ కులాలులోని పేద మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం టైలరింగ్ లో మూడు నెలలు శిక్షణ ఇచ్చి 75 రోజులు హాజరు ఉన్నవారికి ఉచితంగా కుట్టు మిషన్లు అందజేయడం జరుగుతుందని రేపల్లె మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు తెలియజేశారు సోమవారం ఆయన మాట్లాడుతూ ఈనెల 10వ తేదీ నుండి 31వ తేదీ వరకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తున్నామన్నారు 18 సంవత్సరాల నుండి 50 సంవత్సరాల లోపు మహిళలు దరఖాస్తు చేసుకున్నారని తెలియజేశారు మీకు దగ్గరలో ఉన్న సచివాలయంలో కానీ లేదా ఆన్లైన్లో కానీ దరఖాస్తు చేసుకొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ సాంబశివరావు తెలియజేశారు

## ఆత్మకూరు, కొత్తకోటలో పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన డిఐఈఓ




ఆత్మకూరు /కొత్తకోట వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : వనపర్తి జిల్లా ఆత్మకూరు కొత్తకోట మండల కేంద్రాల్లో సోమవారం జరిగిన ఇంటర్ సెకండ్ ఇయర్ పరీక్ష కేంద్రాలను జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి అంజయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆత్మకూరు మండల కేంద్రంలోని వికాస్ జూనియర్



కళాశాలలో 155 మంది విద్యార్థులు హాజరుకాగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన ఇంగ్లీష్ పేపర్ పరీక్షకు 348 గాను 335 మంది విద్యార్థులు హాజరైనట్లు అంజయ్య తెలిపారు.అనంతరం ఆయన కొత్తకోట ప్రభుత్వ జూనియర్ కళాశాల నివేదిత, ప్రతిభ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను ఆయన పరిశీలించి తనిఖీ చేశారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నాయని అంజయ్య తెలిపారు. విద్యార్థులకు పరీక్ష కేంద్రాలలో ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు.

# ఏపిఫార్మా రిజిస్ట్రేషన్ పథకాన్ని రైతు పాసు పుస్తకాల ఖాతాకు విశిష్ట సంఖ్యను రిజిస్ట్రేషన్ చేయండి డి చిన్నప్ప యాదవ్




సింగనమల ( జనం రిపోర్టర్ ) : జిల్లా రైతు సంఘం అధ్యక్షులుఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో సింగనమల తాసిల్దార్ కార్యాలయం దగ్గర ధర్నా సందర్భంగా ఏపిరైతు సంఘం జిల్లా అధ్యక్షులుడి చిన్నప్పయాదవ్ మాట్లాడుతూ,ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన రైతుపోలము సర్వే నంబర్లకు ఫార్మా రిజిస్ట్రేషన్( పథకమును మొదలుపెట్టి నెల రోజులు అవుతున్న ఇది ఆచరణలో సాధ్యం కాలేదు ఎందుకనగా కేవలం సర్వే నంబర్ల పైన విశిష్ట నంబర్ సంఖ్యను రిజిస్ట్రేషన్ చేస్తే ఖాతా లో ఉన్న మిగతా సర్వే నెంబర్లు కనుమరుగేఅయ్యే అవకాశం ఉంది గతంలో రీ సర్వే వల్ల తప్పిదాలు జరిగినట్లు ఈ రిజిస్ట్రేషన్ ప్రక్రియలు కూడా తప్పిదాలు జరిగే అవకాశం ఉంది అందుకోసం ప్రభుత్వం వ్యవసాయ శాఖ అధికారులకు సూచించాల్సిన విషయాలు ఏమిటంటే ప్రభుత్వ భూములు ప్రైవేటు భూములు అనే నిబంధన లేకుండా అన్ని భూములకు పాసు పుస్తకంలో ఉన్న అన్ని సర్వే నంబర్లకు విశిష్ట నంబర్లను కేటాయించాలి తద్వారా పీఎం కిసాన్ చెల్లింపులు, అన్నదాత సుఖీభవ పథకం, మరియు పంట నష్టపరిహారం, పంటల బీమా పథకాలు, పంటఋణాల పైవడ్డీరాయితీ,సబ్సిడిపైయంత్రపరికరాలు,రాయితీపైసూక్ష్మపోషకాలు, సూక్ష్మసేద్యం పైరాయితీ, పంటఋణాలు,తధితరపథకాలు రైతులకు నష్టం కల్గకుండా ఉండే అవకాశం ఉంటుంది ఇంతవరకు చేసినవిశిష్టగుర్తింపునెంబర్ పాస్ పుస్తకాల్లో ఒక ఒకేసర్వే నెంబరుకు మాత్రమే చేయడం జరిగిందని వ్యవసాయ అధికారులు చెప్పడం జరుగుతున్నది ఇప్పటికైనా స్పందించి ప్రభుత్వము రైతులకు సమస్యలులేకుండా న్యాయం చేయవలసిందిగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ద్వారా డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు మధు యాదవ్, చేనేత కార్మిక సంఘం మండల కార్యదర్శి చేనేత మధు ,రైతు సంఘం నాయకులు వెంకట రెడ్డి ,నారప్పబండి వెంకటరాముడు రామసుబ్బారెడ్డి, శీనా, ఆదినారాయణ, చికెన్ భాషా, మసూద్ వలి ,మధు రెడ్డి , దస్తగిరి ,వెంకటేష్, జయరాం నాయక్ ,కోనప్ప ,విజయ్, రామాంజనేయులు,సుంకన్న,నల్లప్ప,తిరుపాలు,దుబ్బన్నతదితరులుపాల్గోనడమైనది.



# ముగిసిన ఆత్మకూరు చర్ల పరమేశ్వర స్వామి జాతర



ఆత్మకూరు వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : శ్రీశ్రీశ్రీ స్వయంభు చర్ల పరమేశ్వర స్వామి జాతర ఉత్సవాలు దిగ్విజయం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆత్మకూరు కాంగ్రెస్ నాయకులు సోమవారం విలేకరుల సమావేశంలో అన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో సమావేశమైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ మక్తల్ శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి కి, పార్టీ శ్రేణులకు, ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ , సిబ్బందికి వివిధ పాఠశాలల కరస్పాండెంట్ కి, ఆత్మకూరు పోలీసు శాఖ వారికి, పత్రికా విలేకరులకు, వివిధ కుల కుల సంఘాలకు దాతలకు గ్రామ పెద్దలకు మరియు జాతర దిగ్విజయం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తతెలుపుతున్నామని అన్నారు. ఎమ్మెల్యే శ్రీహరి ఇచ్చిన ప్రోద్బలంతో, సూచనలతో కమిటీ ఏర్పరిచి కమిటీ సభ్యులు అందరి సలహా సూచనలు తీసుకొని ఎన్నడు లేని విధంగా కొత్త ఏర్పాటు చర్యలు చేపట్టి విజయవంతం చేశామన్నారు. కమిటీ సభ్యులందరూ సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రతిసారి ఇంకా ఎన్నో కార్యక్రమాలు చేపట్టి ఆ పరమేశ్వరుని కృపకు పాత్రులయ్యేటట్టు తమ పాత్ర పోషించాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్లగొండ శ్రీనివాస్, ఆత్మకూరు మండలం మాజీ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ రహమతుల్లా, కమిటీ సభ్యులు వెంకట నరసింహారావు, మొగిలి గంగాధర్ గౌడ్,యాదగిరి, మణి వర్ధన్ రెడ్డి పాటు తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళల విద్య వ్యాప్తి కోసం అలుపెరుగని పోరాటం చేసిన సావిత్రిబాయి పూలే



వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : సమాజంలో మహిళల విద్య వ్యాప్తి కోసం అలుపెరుగని పోరాటం చేసిన తొలి ఉపాధ్యాయురాలు గొప్ప సంఘసంస్కర్త, బీసీల ఆరాధ్య దైవం సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలో అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు ఘనంగా నివాళు లు అర్పించారు. అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ నివాసం దగ్గర సభ్యులందరూ సమావేశమై సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూల దండ వేసి పూలతో ఘనంగా నివాళులు అర్పించిన అఖిలపక్ష ఐక్యవేదిక సభ్యులు. ఈ సందర్భంగా ఐక్యవేదిక సభ్యులను మాట్లాడుతూ,తొలి మహిళా ఉపాధ్యాయురాలు, ఆడబిడ్డలకు విద్యా ప్రదాత అయిన సావిత్రి బాయి పూలే వారి చదువు చెప్పడమే కాక, కాక సాంఘిక దురాచారాలు పై పోరాడిన తొలి మహిళ అని, స్త్రీల హక్కులకై పోరాడి, సమాజానికి ఆదర్శ మహిళగా పేరు తెచ్చుకున్నరని, బీసీల ఆరాధ్య దేవత అని ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక అధ్యక్షులు మాజీ కౌన్సిలర్ సతీష్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు, టిడిపి రాష్ట్ర నాయకులు కొత్త గొల్ల శంకర్, బీసీ నాయకులు గౌనికాడి యాదయ్య, బొడ్డుపల్లి సతీష్,బీజేపీ నేత రాజానగరం రవి, పుట్టపాక బాలు, శివకుమార్ ,కృష్ణయ్య,నాగరాజు, రామస్వామి,శ్రీను తదితరులు పాల్గొన్నారు

# కూటమి ప్రభుత్వంలో ఎమ్మెల్సీ సీటు యాదవులకు కేటాయించడం పై హర్షం వ్యక్తం చేసిన కాయల రమణ యాదవ్



సింగనమల ( జనం రిపోర్టర్ ) : తెలుగుదేశం పార్టీ లో యాదవ కులస్తులకు పెద్దపీట వేయడం సంతోషకరమని శింగనమల మండలం బండమీద పల్లి గ్రామానికి చెందిన టిడిపి నాయకులు కాయల రమణ యాదవ్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలలో బీద రవిచంద్ర యాదవ్ కు ఎమ్మెల్సీ సీటు కేటాయించి యాదవులకు పెద్దపీట వేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఐటీశాఖ మంత్రి నారా లోకేష్ మరియు కూటమి ప్రభుత్వంనకు ప్రత్యేక కృతజ్ఞతలని తెలియజేశారు. అదే విధంగా అనంతపురం జిల్లా టిడిపి అధ్యక్షులుగా వెంకట శివుడు యాదవ్, టిడిపి రాష్ట్ర అధ్యక్షులుగా పల్లా శ్రీనివాసరావు యాదవ్ పదవులలో కొనసాగు తున్నారని అన్నారు. టిడిపితోనే బీసీల అభివృద్ధి సాధ్యమని తెలియజేశారు.

# రామగుండం పోలీస్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన అంబర్ కిషోర్ ఝా....



రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మార్చ్ 10. రామగుండం పోలీస్ కమిషనరేట్ నూతన కమిషనర్ గా అంబర్ కిషోర్ ఝా సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు రామగుండం పోలీస్ కమిషనరేట్ కమీషనర్ గా బాధ్యతలు చేపట్టిన, అంబర్ కిషోర్ ఝా పోలీస్ కమీషనరేట్ చేరుకొని సాయుధ పోలీసులు వందనం స్వీకరించారు. అనంతరం పోలీస్ కమిషనరేట్ కార్యాలయమునకు చేరుకున్న నూతన పోలీస్ కమిషనర్, పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ నుండి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ , పెద్దపల్లి డీసీపీ కర్ణాకర్, పోలీస్ కమిషనరేట్ కు చెందిన ఇతర పోలీస్ అధికారులు నూతన పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ని మర్యాదపూర్వకంగా కలుసుకోని, పుష్పగుచ్చాలను అందజేసి అభినందనలు తెలియజేసారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.... రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం 24 గంటల పాటు పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. సత్ప్రవర్తన, మంచి నడవడిక కలిగిన వారికీ, ప్రజలకు ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు చేయడంతోపాటు చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తాము. నూతన టెక్నాలజీని నేరాల నియంత్రణకు కృషి చేస్తాము. ల్యాండ్ మాఫియా, డ్రగ్స్, గంజాయి రవాణా పట్ల ఉక్కు పాదం మోపుతాం. కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్ ల ప్రజల సహకారంతో ముందుకెళ్తాము. పోలీస్ స్టేషన్లకు వచ్చే ప్రజల సమస్యలను త్వరిత గతిన పరిష్కరిస్తూ , చట్ట పరిది లో సామాన్యుడి కి న్యాయం జరిగేలా చూస్తామని , ఏవైన ఇబ్బందులు ఎదురైతే నేరుగా అందుబాటులో వున్న డీసీపీలతో పాటు తనను కూడా నేరుగా కలువ వచ్చని వారికీ అండగా పనిచేస్తాం అన్నారు.2009 ఐపిఎస్ బ్యాచ్ కు చెందిన అంబర్ కిషోర్ ఝా 2011 లో మొదటగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎ.ఎస్పీగాను 2012 వరంగల్ ఓఎస్ డి గా, అదనపు ఎస్పీగా పనిచేయడంతో పాటు 2014లో వరంగల్ ఎస్పీగా పనిచేసి,తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం భద్రాద్రి కొత్తగూడెం తోలి ఎస్పీగా బాధ్యతలు చేపట్టారు. అలాగే 2018లో హైదరాబాద్ సౌత్ జోన్ డిసిపిగాను ఇదే సంవత్సరంలో కేంద్ర సర్వీసుల్లో విధులు నిర్వహించారు. గతేడాది ఫిబ్రవరిలో డీఐజీగా పదోన్నతి పొంది రాచకొండ జాయింట్ సీపీగా పనిచేశారు. అనంతరం వరంగల్ సీపీగా పనిచేశారు. ప్రస్తుతం రామగుండం పోలీస్ కమీషనర్ గా నియమించబడ్డారు.నూతన సిపిని మర్యాదపూర్వకంగా అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ పెద్దపల్లి డీసీపీ పి . కరుణకార్ , పెద్దపల్లి, మంచిర్యాల జోన్ ఎసిపిలు, ఇన్సెస్పెక్టర్లు, ఏ ఆర్ ఏసీపీ లు, ఆర్.ఐలు ఇతర విభాగాలకు చెందిన అధికారులు సిబ్బంది ఉన్నారు.

# తక్కలపల్లి గ్రామ ప్రజలను పరామర్శించి, అభివృద్ధి పనులను పర్యవేక్షించిన మనాలి ఠాకూర్



రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ గారి ఆదేశాల మేరకు, పాలకుర్తి మండలం తక్కలపల్లి గ్రామాన్ని ఆయన సతీమణి మనాలి ఠాకూర్ సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలను వ్యక్తిగతంగా కలుసుకుని, వారి సమస్యలు, అభివృద్ధి అవసరాలను



తెలుసుకున్నారు. గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను పర్యవేక్షించి, పనుల పురోగతిని సమీక్షించారు. గ్రామ ప్రజలతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామంలోని ప్రధాన సమస్యలపై చర్చించడం జరిగింది.రోడ్లు, నీటి సరఫరా, డ్రైనేజ్ సమస్యలపై ప్రజలు తమ అభిప్రాయాలను వెల్లడించారు. ప్రజల అభ్యర్థనల మేరకు మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టేందుకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మనాలి ఠాకూర్ మాట్లాడుతూ, ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయడం మక్కాన్ సింగ్ ప్రధాన లక్ష్యం. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా విని, వాటి పరిష్కారానికి కృషి చేస్తాం. మక్కాన్ సింగ్ గ్రామ అభివృద్ధికి ప్రభుత్వ పథకాలను సమర్థంగా అమలు చేస్తారు అని తెలిపారు.

# ఈ నెల 12 న యుయత పోరు



రేపల్లె. ( జనం రిపోర్టర్ ) : 12న 'యువత పోరు'తో ప్రభుత్వాన్ని నిలదీద్దాం డాక్టర్ గణేష్ అన్నారు.సోమవారం ఆయన మాట్లాడుతూ ఈనెల 12న చేపట్టిన 'యువత పోరు' ద్వారా రాష్ట్రంలో యువతను, నిరుద్యోగులను మోసం చేస్తున్న కూటమి ప్రభుత్వ వైఖరిని నిలదీయాలని రేపల్లె నియోజకవర్గం సమన్వయకర్త డాక్టర్ ఈ ఊరి గణేష్ పిలుపునిచ్చారు.అందుకోసం తలపెట్టిన యువత పోరులో కలిసి వచ్చే అన్ని విద్యార్థిసంఘాలు, యువజన సంఘాలతో వైయస్ఆర్సీపీ నేతృత్వంలో శాంతియుతంగా నిరసన కార్యక్రమాన్ని బాపట్ల జిల్లా కలెక్టరేట్ల ఎదుట విద్యార్థులు, నిరుద్యోగులు, యువతతో కలిసి వైయస్సార్సీపీ శ్రేణులు ప్రదర్శన కార్యక్రమం చేపట్టాలి. అనంతరం కలెక్టర్లకు సమస్యలపై విజ్ఞాపన పత్రాలు అందజేయడం జరుగుతుందిఅని అన్నారు. ఈ కార్యక్రమాన్ని, నియోజకవర్గ ఇన్చార్జ్లు, మండల స్థాయి నేతలు సమన్వయంతో విజయవంతం చేయాలి. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి బాపట్ల జిల్లా ఉపాధ్యక్షుడు చదలవాడ శ్రీనివాసరావు వైసీపీ నాయకులు చిమట బాలాజీ చిత్రాల ఓబేదు కృష్ణారెడ్డి యార్లగడ్డ మదన్మోహన్ వైసీపీ నాయకులు పాల్గొని యువత పోరు గోడపత్రికలను ఆవిష్కరించారు

## అదనపు కలెక్టర్ జె.అరుణ పర్యవేక్షణలో రామగుండం నగరంలో సోమవారం నుండి సానిటేషన్ స్పెషల్ డ్రైవ్ ప్రారంభం...



రామగుండ: ( జనం రిపోర్టర్ ) : రామగుండ:మార్చ్ 10. జిల్లా కలెక్టర్, ప్రత్యేకాధికారి కోయ శ్రీ హర్ష ఆదేశాల మేరకు అదనపు కలెక్టర్, స్థానిక సంస్థలు, కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ పర్యవేక్షణలో రామగుండం నగరంలో సోమవారం నుండి సానిటేషన్ స్పెషల్ డ్రైవ్ ప్రారంభమైంది . జోన్ కు ఒక డివిజన్ చొప్పున రోజుకు 12 డివిజన్ లలో ఈ స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నారు. ఇతర డివిజన్ లలో పని చేస్తున్న సిబ్బందిలో కొంతమ%శీ%ది సేవలను ప్రస్తుతం ఉన్న సిబ్బందికి అదనంగా ఉపయోగించుకుంటూ ఎంపిక చేయబడిన డివిజన్ లలో ప్రత్యేక పారిశుద్ధ్య పనులు చేపడుతున్నారు. నిలువ ఉన్న చెత్త కుప్పలను తొలగించడం , మురుగు నీటి కాలువల్లో పూడిక తీత తదితర పనులను నిర్వహిస్తున్నారు. సోమవారం నుండి ప్రారంభమైన ఈ స్పెషల్ డ్రైవ్ ఈ నెల 14 వ తేదీ వరకు కొనసాగనుంది. నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ వెంకట స్వామి సానిటేషన్ స్పెషల్ డ్రైవ్ చేపడుతున్నడివిజన్లను సందర్శించి పనులు పరిశీలించారు. పారిశుద్ధ్య అధికారులకు , సిబ్బందికి పలు సూచనలు చేశారు.

## మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలి... అదనపు కలెక్టర్ జె. అరుణ శ్రీ...



రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మార్చ్ 10. ప్రభుత్వం కల్పిస్తున్న రిజర్వేషన్ లను , సబ్సిడీ ఋణ పథకాలను సద్వినియోగం చేసుకొని మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలని అదనపు కలెక్టర్, స్థానిక సంస్థలు, రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి )జె. అరుణ శ్రీ ఆకాంక్షించారు. మహిళా దినోత్సవ వేడుకలను మెప్మా ఆద్వర్యంలో సోమవారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హజరైన అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, అగ్ర స్థానాల్లో ఉన్న మహిళలను ఆదర్శంగా తీసుకొని జీవితంలో పైకి ఎదగాలని అన్నారు. ఈ రోజు ఏమి సాధించామో ప్రతి రోజు సాయంత్రం అవలోకనం చేసుకోవాలని అన్నారు. మానసిక ఒత్తిడిని జయించడానికి ఆటలు ఉపకరిస్తాయని అన్నారు. మార్చి 8న. అంతర్జాతీయ మహిళా దినోత్సవం అయినప్పటికీ రెండవ శనివారం సెలవు దినం ఉపయోగించుకోవాలని, తదుపరి పనిది నమైన సోమవారం రోజున వేడుకలు , ఆటల పోటీలను నిర్వహించినట్లు తెలిపారు. వేడుకల్లో పాల్గొన్న మెప్మా స్వశక్తి మహిళలు , ఆర్ పి లు , కమ్యూనిటి ఆర్గనైజర్ లు , రామగుండం నగర పాలక సంస్థ మహిళా వార్డు అధికారులు , మహిళా సిబ్బంది అందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీలలో పాల్గొన్న వారికి బహుమతులు అందజేశారు. ఉత్తమ సేవలందించిన మహిళా పారిశుద్ధ్య కార్మికులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ వెంకట స్వామి , మెప్మా టి ఎం సి మౌనిక , కమ్యూనిటి ఆర్గనైజర్లు ఊర్మిళ , శ్వేత , ప్రియదర్శిని , శమంత , పట్టణ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు నూనె లతా మోహన్ , ప్రతినిధులు వెంగళ పద్మలత , పరిపూర్ణ తదితరులు , పలువురు మహిళలు పాల్గొన్నారు.



# మాతృమూర్తుల ఆకలి తీర్చడం గొప్ప వరం..

## - బొందలవాడ శివక్రిష్ణచౌదరి





నార్పల ( జనం రిపోర్టర్ ): మాతృమూర్తుల ఆకలి తీర్చడం తనకు దేవుడు ప్రసాధించిన గొప్ప వరమని శివక్రిష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మెన్ బొందలవాడ శివకృష్ణచౌదరి పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం మండల పరిధిలోని బి.పప్పూరు ప్రభుత్వ ఆసుపత్రి కి వైద్యపరీక్షల నిమిత్తం వచ్చిన గర్భిణీ మహిళలకు, వారి సహాయకులకు శివక్రిష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్ర, పెద్దన్న, దిలీప్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ సందర్భంగా అన్ని ఏర్పాట్లు చేయాలి... అధికారులకు రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆదేశాలు...



రామగుండం: ( జనం రిపోర్టర్ ): రామగుండ:మార్చ్ 10. ఈనెల చివరిన జరగనున్న పవిత్ర రంజాన్ పర్వదినం సందర్భంగా ఈద్గాలలో సకల సదుపాయాలు ఏర్పాటు చేయాలని రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారుఈ మేరకు గోదావరిఖని పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలోని ఈద్గా, ఫ్లోరింక్షైన్ వద్ద ఉన్న ఈద్గా ప్రదేశాలను ఎమ్మెల్యే సింగరేణి, కార్పొరేషన్ అధికారులతో కలిసి పర్యవేక్షించారు.ముస్లిం సోదరులు ప్రత్యేక నమాజులు చేసుకునేందుకు



ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించాలని పేర్కొన్నారు.నెల రోజుల ఉపవాస దీక్షల అనంతరం ముస్లింలకు అత్యంత పవిత్రమైన రంజాన్ ను సంతోషాలతో జరుపుకునే వీలు కల్పించాలన్నారు. ఈద్గా ప్రదేశాలలో గ్రీన్ మ్యాట్ ఏర్పాటు చేయాలన్నారు. ఈద్గా ప్రదేశాలలో పర్మనెంట్ సదుపాయాలు కల్పించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు.ఈద్గాలలో మరిన్ని సదుపాయాల గురించి ముస్లిం మత పెద్దలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట రామగుండం కార్పొరేషన్ అధికారులు, సింగరేణి అధికారులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు వివిధ విభాగాల నాయకులు అధికారులు తదితరులు ఉన్నారు.

# ప్రజా ఫిర్యాదులను పెండింగ్ ఉంచకుండా త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు ఆదేశించారు..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి: ( జనం రిపోర్టర్ ): వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అధికారులతో కల్లెక్టరేట్సమావేశము హాలు నందు ఏర్పాటు చేసిన ప్రజా వాణి సందర్భంగా జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు 99 పిర్యాదులు సమర్పించారని, వాటిలో ధరణి కి సంబంధించిన భూ సమస్యలు , ఆసరా పెన్షన్లు , ఇరిగేషన్ , భూ సర్వే , గ్రామ పంచాయతి , ఇతర శాఖలకు సంబంధించిన సమస్యల పై దరఖాస్తులు సమర్పించారని తెలిపారు. మండలాలకు సంబంధించిన పలు గ్రామాల ప్రజలు ఇచ్చిన భూ సమస్యలపై పిర్యాదులను పరిశీలించారు. ఆన్లైన్ రికార్డు చెక్ చేసి, ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేసి రిపోర్ట్ పంపించాలని అధికారులకు ఆదేశించారు. ప్రజావాణి ద్వారా వచ్చిన పిర్యాదులను పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలనీ అధికారులకు ఆదేశించారు.భూ సమస్యలకు సంబంధించిన పిర్యాదులను సంబంధిత అధికారులకు పంపి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని పిర్యాదు దారులకు హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్,సుదీర్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, ఆర్ డి ఓ వాసు చంద్ర , జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# సాంప్రదాయ చేతివృత్తుల వారు ఆర్థికంగా మరింత స్థిరపడేందుకు పీఎం విశ్వకర్మ పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ అధికారులకు సూచించారు..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ): సోమవారం కలెక్టరేటులోని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఛాంబర్ లో విశ్వకర్మ వృత్తులపై ఆధారపడ్డ కుటుంబాలను ఆదుకునే దిశగా కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ప్రధానమంత్రి స్వానిధి పథకం అమలు, పురోగతిపై వివిధ శాఖల అధికారులు, పథకం అమలు కమిటీ సభ్యులతో అదనపు కలెక్టర్ సుధీర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ... విశ్వకర్మ వృత్తులపై ఆధారపడ్డ కుటుంబాలు ఆర్థికంగా ఎదగడానికి అధికారులు తోడ్పాటునందించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం కుమ్మరి, కమ్మరి, వడ్రంగి, కంసాలి, చాకలి,



మంగలి, ఉప్పరి తదితర 18 రకాల చేతివృత్తుల వారు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు లబ్ది చేకూర్చే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన అధికారులకు సూచించారు. సి.ఎస్.సి కేంద్రాల ద్వారా విశ్వకర్మ చేతి వృత్తుల వారు దరఖాస్తులు చేసుకునే విధంగా అదేవిధంగా అధికంగా పథకాన్ని సద్వినియోగం చేసుకునే విధంగా వారిలో అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. రుణాల కోసం ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. చేతి వృత్తులపై ఆధారపడే కుటుంబాలకు వివిధ వృత్తుల్లో శిక్షణ పొందేందుకు ప్రోత్సహించాలని ఆయన అధికారులకు సూచించారు ఈ సమీక్షా సమావేశంలో డిఆర్డిఓ శ్రీనివాస్, పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ మహేశ్వర్, జిల్లా పంచాయతీ అధికారి జయసుధ, డిబిసిడిఓ కే ఉపేందర్, మెప్మా పిడి రవికుమార్, మున్సిపల్ కమిషనర్లు జాకీర్ అహ్మద్, వెంకటయ్య, ఎస్సీ కార్పొరేషన్, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ పొన్నూరు కు సహకరించండి కమిషనర్ రమేష్ బాబు



పొన్నూరు (జనం రిపోర్టర్) :స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పొన్నూరు పట్టణంలో ఈనెల 15వ తేదీ నుంచి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ అమ్మకాలునిషేధించడమైనదని మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు తెలిపారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో ప్లాస్టిక్ వ్యాపారులకు,వీధి వ్యాపారులకు అవగాహన నిర్వహించారు.నిషేధం నాటి నుండి ప్లాస్టిక్ వస్తువులు విక్రయించిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆర్వో వెంకటేశ్వరరావు,సిబ్బంది పాల్గొన్నారు.

# ఇన్స్పైరింగ్ ఉమెన్ 2025 అవార్డు కైవసం చేసుకున్న గురుదక్షిణ ఎన్జీవో ధనలక్ష్మి




వరంగల్(జనం రిపోర్టర్) : వి ఫర్ ఉమెన్ సొసైటీ వారు నిర్వహించినటువంటి ఉమెన్స్ డే సెలబ్రేషన్స్ డాక్టర్ ప్రతిభా లక్ష్మి కోటి ఉస్మానియా మెడికల్ కాలేజీ ఆల్ ముని హాల్ లో ఘనంగా ఏర్పాటు చేశారు గురుదక్షిణ ఎన్జీవో స్థాపించి ధనలక్ష్మి గారు గత నాలుగు సంవత్సరాలుగా అన్నదానం కార్యక్రమంలో అలుపెరుగని కృషి అందిస్తున్న సేవలను గుర్తించి ఎన్నో అవాంతరాలు అడ్డంకులు ఎదురైనప్పటికీ శారీరక శ్రమకోర్చి వేయప్రయాసలను లెక్కచేయక పట్టుదలతో చేస్తే ఏదైనా సాధ్యమే అని అనేకమంది మన్ననలను పొందుతూ నిత్యాన్నదానంలో వేల మందికి ఆహార అందిస్తున్న సంస్థగా నిలిచారు. ప్రతిభ లక్ష్మి ని ఇన్స్పిరేషన్ గా తీసుకొని ఒక మనిషి పరోపకరిగాఉండాలని ఈరోజు వందల మందికి నిత్యాన్నదాన సేవలను అందించే స్థితికి ఎదిగిన ధనలక్ష్మి ని ఇన్స్పైరింగ్గా తీసుకొని మిగతా మహిళలు ఎదగాలని ఈ అవార్డు కు ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలియజేశారు నిర్వాహకులు డాక్టర్ ప్రతిభలక్ష్మి ఈ కార్యక్రమంలో డాక్టర్ రజినిప్రియ, ఐఏఎస్ ఆఫీసర్ ఎం బి చౌదరి ఇన్ఫ్లుయెన్సర్, డాక్టర్ విజయలక్ష్మి, డాక్టర్ అన్నపూర్ణ చేతులమీదగా అవార్డు బహుకరించడం జరిగింది డాక్టర్ మదన్ మోహన్, డాక్టర్ గీత, రైటర్ ధ్వలిత టీచర్, ప్రసన్న జర్నలిస్టు, లక్ష్మి ఉమెన్, క్యాబ్ డ్రైవర్ కొందరు మెడికల్ స్టూడెంట్స్ తదితరులు పాల్గొన్నారు. ఈ అవార్డు తో తనపైన మరింత సామజిక సేవపట్ల భాద్యత పెరిగింది అని ధనలక్ష్మి అన్నారు. గురుక్షిణ ఎన్ జి ఓ ధనలక్ష్మి శ్రీనివాస్ 7382873955 నెంబర్ కి దాతలు సహకరించగలరని కోరారు.

# ఘనంగా విశ్వచైతన్య వేదజ్ఞాన మహాలింగ ద్వితీయ వార్షికోత్సవం



వేలేరుపాడు (జనం రిపోర్టర్) :వేలేరుపాడు మండలం భూదేవిపేట గ్రామం లో విశ్వచైతన్య ట్రస్ట్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించబడుతున్న అపర్ణాంబ సమేత గౌతమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ప్రతిష్టించబడిన విశ్వచైతన్య వేదజ్ఞాన మహాలింగ రెండవ వార్షికోత్సవ ఉత్సవాల్లో భాగంగా అన్నాభిషేకం మరియు పూలాభిషేకం కార్యక్రమాలు అర్చకులు భాస్కర్ శర్మ చేతుల మీదుగా సోమవారం రోజున ఘనంగా జరిగాయి. ఉదయం నుండి ప్రత్యేక అభిషేకాలు, అన్నాభిషేకం పూలాభిషేకం కార్యక్రమాలలో పలు గ్రామాల నుండి భక్తులు పాల్గొన్నారు, పూజా కార్యక్రమాల అనంతరం ట్రస్ట్ వారు భక్తులకి అన్నదానం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి కావలికుంట్ల శబరిష్, కమ్మచిచ్చు, రామకృష్ణ,రమాదేవి దంపతులు విరాళం ఇచ్చారు. ఆలయ సంకల్పకర్త తుమ్మూరి నాగమణి మాట్లాడుతూ ప్రతి నెల మాస శివరాత్రి, శివ కళ్యాణం,షష్టి కళ్యాణాలు ఈ ఆలయంలో జరుగుతున్నాయని కావున భక్తులు అందరూ కార్యక్రమాలలో విరివిగా పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని ఈ సందర్భంగా కోరారు.

# మరణం లేని స్త్రీ మూర్తి సావిత్రి భాయి పూలే..



పొన్నూరు(జనం రిపోర్టర్) :స్త్రీలకు చదువు అవసరం లేదు వారు ఇంటి పనికి వంట పనికి పరిమితం అని బానిసగా చూసే రోజుల్లో సావిత్రిబాయి పూలే తను విద్య నేర్చుకొని స్త్రీలకు విద్య బోధించిన సంఘసంస్కర్త అని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య గుంటూరు జిల్లా కార్యవర్గ సభ్యురాలు అంగలకుదురు దుర్గ భవాని అన్నారు. సోమవారం పొన్నూరు సిపిఐ కార్యాలయం వద్ద సావిత్రిబాయి పూలే వర్ధంతి కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ముందుగా సావిత్రి భాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి దేవరకొండ కోటేశ్వరమ్మ అధ్యక్షత వహించగా దుర్గాభవాని మాట్లాడుతూ భారతదేశంలో విద్య నేర్చుకున్న మొదటి వ్యక్తి సావిత్రిబాయి పూలే అని స్త్రీలకు మొట్టమొదటి పాఠశాల దేశంలోనే మొదటి పాఠశాల స్థాపించి విద్య బోధించిన సంఘసంస్కర్త అన్నారు. 1831 సంవత్సరములో మహారాష్ట్రలోని సతారా జిల్లాకు చెందిన నై గావ్ లో జన్మించారని 9 సంవత్సరాల ప్రయాయంలోనే జ్యోతిరావు పూలే తో వివాహం జరిగిందని అన్నారు. జ్యోతిరావు పూలే తో కలిసి అస్పృశ్యులకు విద్యాబోధన కొరకు తను అవమానాలు పడుతూ స్త్రీలకు విద్య నేర్పించారని కార్మికులు రైతుల కోసం రాత్రి పాఠశాల స్థాపన చేశారని అన్నారు. సంఘ బహిష్కృతులైన తల్లి పిల్లల కోసం శరణాలయ స్థాపించి మంచినీటి చెరువు ఏర్పాటు సత్యశోధక సమాజం లో క్రియాశీలక పాత్ర పోషించారని అన్నారు. సత్యశోధక సమాజానికి అధ్యక్షురాలిగా ఎన్నికైనదని ఒక బ్రాహ్మణ వితంతువు సంతానం యశ్వంతును దత్త స్వీకారం చేసినదని అన్నారు .ఆనాటి ప్రభుత్వం సావిత్రిబాయి పూలే నీ ఆదర్శ ఉపాధ్యాయునిగా సత్కరించిందని అన్నారు .సమావేశంలో పాల్గొన్న ప్రజానాట్యమండలి గుంటూరు జిల్లా కార్యదర్శి ఆరేటి రామారావు మాట్లాడుతూ స్త్రీ విద్య కోసం నిరంతరం పనిచేసిన సావిత్రిబాయి పూలే ఒక సంఘసంస్కర్తగా చరిత్రపుటల్లో శాశ్వతంగా నిలిచిందని అన్నారు .ప్లేగు బాధితులకు సేవ చేస్తూ వ్యాధి సోకి సావిత్రిబాయి పూలే 1897 ఆమె మరణించిందని అన్నారు .ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య సభ్యులు అంగలకుదురు వెంకటేశ్వరమ్మ ,ఆరేటి పూజిత, గుర్రపుశాల బుచ్చమ్మ, ఎం ప్రమీల, దేవరపల్లి వెంకటరత్నం ,షేక్ నజీర్ నీసా తదితరులు పాల్గొన్నారు.

# 24X7ప్రజలకు అందుబాటులో వుంటూ సేవలందిస్తాం

## - వరంగల్ పోలీస్ కమిషనరేట్ నూతన పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్




వరంగల్ (జనం రిపోర్టర్) :నిరంతరం ప్రజలకు సేవలదిస్తూ 247 ప్రజలకు అందుబాటు లో వుంటామని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ తెలిపారు. రాష్ట్ర ఉత్తర్వుల మేరకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ నూతన పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ రోజు ఉదయం వరంగల్ పోలీస్ కమిషనరేట్ కమిషనరేట్ కార్యాలయమునకు చేరుకున్న నూతన పోలీస్ కమిషనర్‌కు డిసిపిలు, అదనపు డిసిపిలు పుష్పాగుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు. అనంతరం సాయుధ పోలీసు గౌరవవందనం స్వీకరించిన అనంతరం నూతన పోలీస్ కమిషనర్‌గా పూర్వ సిపి అంబర్ కిషోర్ ఝూ నుండి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా అంబర్ కిషోర్ ఝూ నూతన పోలీస్ కమిషనర్ పుష్పాగుచ్చాలను అందజేసి అభినందనలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నూతన పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వంద శాతం




శాంతి భద్రతలను కాపాడుతామని, ప్రజలకు పోలీసులపై నమ్మకం కలిగే విధంగా ఇరువై నాలుగు గంటలు ప్రజల కొసం పనిచేస్తామని, ప్రధానంగా నేరాల నియంత్రణతో పాటు, ట్రాఫిక్ క్రమబద్ధీకరణకై కృషి చేస్తామని, ప్రస్తుతం పోలీసులు ఎదుర్కోంటున్న సవాళ్ళు అయిన సైబర్ క్రైం, మత్తు పదార్థాల కట్టడితో పాటు మత్తు పదార్థాల వినిగయోగించేవారు, విక్రయించేవారి పట్ల కఠినంగా వ్యవహరించబడుతుందని, ముఖ్యంగా మహిళల భద్రత పై ప్రత్యేక దృష్టి పెట్టడం జరుగుతుందని రాబోవు రోజుల్లో వరంగల్ పోలీస్ కమిషనరేట్ పోలీసులను మరింత బలోపేతం చేయడం జరుగుతుందని నూతన పోలీస్ కమిషనర్ తెలిపారు. అనంతరం నూతనంగా బాధ్యతలు చేపట్టిన వరంగల్ పోలీస్ కమీషనర్ సన్‌ప్రీత్ సింగ్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పాగుచ్చాలను అందజేసి అభినందనలు తెలియజేసిన వారిలో డీసీపీ లు షేక్ సలీమా, రాజమహేంద్ర నాయక్, అంకిత్ కుమార్, ఏ.ఎస్పీ చైతన్య, అదనపు డీసీపీ లు రవి, సురేష్ కుమార్ తో పాటు వరంగల్ పోలీస్ కమిషనరేట్ చెందిన ఏసిపిలు, ఇన్స్‌స్పెక్టర్లు, ఆర్.ఐలు, ఆర్.ఎస్.ఐలు ఇతర విభాగాలకు చెందిన పోలీస్ అధికారులు సిబ్బంది వున్నారు.

# ఎం. శ్రీనివాస్ కి ఘనంగా వీడ్కోలు పలికిన రామగుండం పోలీస్ కమిషనరేట్ అధికారులు, సిబ్బంది.

## పోలీసు అధికారులు, సిబ్బంది వాహనం లాగి వీడ్కోలు.... హెూం గార్డ్ ఆఫీసర్ నుండి ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేసిన సీపీ....



రామగుండం:(జనం రిపోర్టర్) :రామగుండం:మార్చ్ 10. పోలీస్ కమీషనరేట్ హెడ్ క్వార్టర్స్ లో బదిలీ పై వెళ్తున్న ఎం. శ్రీనివాస్ కి పోలీసుల గౌరవ వందనాలు సమర్పించి, గజమాలలతో సత్కరించి, వాహనంలో సీపీ ని హెడ్ క్వార్టర్స్ గేట్ వరకు కమీషనరేట్ పోలీసు అధికారులందరూ సిబ్బంది వాహనం కు ఏర్పాటు చేసిన తాడును లాగి సాదరంగా వీడ్కోలు పలికారు. ఈ



సందర్భంగా బదిలీ పై వెళ్తున్న సీపీ మాట్లాడుతూ... రామగుండం పోలీస్ కమీషనరేట్ లో పని చేసిన సమయం, చేసిన కార్యక్రమాలు మరువలేనివని, ఎంతో తృప్తి నీ ఇచ్చాయని తెలియజేశారు. 13 నెలలపాటు చేసిన సమయంలో సహకరించిన పోలీసు అధికారులు, సిబ్బందికి, సీపీఓ సిబ్బందికి ప్రతి ఒక్కరికి సీపీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. శాంతి భద్రతల పరిరక్షణలో నిరంతరం కష్టపడుతూ అందరి సమన్వయము తో పార్లమెంటు ఎన్నికలను,వి వి ఐ పి ల కార్యక్రమాలు, పోటీ పరీక్షలు, పండుగలను ప్రశాంత వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలను చోటు చేసుకోకుండా పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. రామగుండం పోలీస్ కమీషనరేట్ లో పని చేయడం సంతృప్తినిచ్చిందన్నారు. ఇక్కడి ఆఫీసర్లు, సిబ్బంది సమన్వయం, ఒక టీమ్ లాగా అందరూ కలిసి కట్టుగా పని చేయడం బాగుందన్నారు.

# జీతాలు పెంచండి మహాప్రభో!! సంక్షేమ పథకాలు మాకు వర్తింప చేయండి !!!



శింగనమల నియోజకవర్గం/ నార్పల (జనం రిపోర్టర్) :మండల కేంద్రంలో అంగన్వాడీలు తమకు వేతనాన్ని 26 వేల రూపాయలకు పెంచాలని, అలాగే గ్రాట్యుటీ అమలు చేయాలని, మినీ అంగన్వాడీ కేంద్రాలను మెయిన్ అంగన్వాడి కేంద్రాలుగా మార్చాలని మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్వాడీలు ధర్నాను నిర్వహించడం జరిగింది. ఈ ధర్నా అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్



యూనియన్ ఆధ్వర్యంలో జరిగింది. ప్రస్తుతం అధికారంలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తాము నిర్వహిస్తున్న సమ్మెకు మద్దతు తెలుపుతూ తమ అధికారంలోకి రాగానే మీ డిమాండ్స్ నెరవేరుస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు ఆ హామీలను తుంగలో తొక్కారని అంగన్వాడీలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తమ మీద దయ ఉంచి అంగన్వాడీ వర్కర్లకు వేతనాన్ని 26 వేల రూపాయలకు పెంచాలని, గ్రాట్యుటీని అమలు చేయాలని, మినీ అంగన్వాడీ కేంద్రాలని మెయిన్ అంగన్వాడీ కేంద్రాలుగా సత్వరమే మార్చాలని రాష్ట్ర ముఖ్యమంత్రిని కోరడం జరిగినది. నిజానికి తాము ప్రభుత్వ ఉద్యోగులుగా కొనసాగడం లేదని,రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలను తమకు కూడా వర్తింపచేయాలని కోరారు. నిజానికి తాము ప్రభుత్వ ఉద్యోగులుగా కొనసాగడం లేదని ఈ ధర్నా కార్యక్రమంలో ప్రాజెక్టు అధ్యక్షురాలు శ్రీదేవి, సెక్టార్ లీడర్లు రేణుకా దేవి, సుధామణి, రామాంజనమ్మ, భాస్కర్ రెడ్డి అన్న అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పుట్టపర్తి విమానాశ్రయంలో రాష్ట్ర IT మరియు విద్య శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ ,నీ





సింగనమల(జనం రిపోర్టర్) :మర్యాదపూర్వకంగా కలిసి ఘన స్వాగతం పలికిన హిందూపురం ఎంపీ బీకే , పార్థసారథి ,అనంతపురం జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్ , శింగనమల నియోజకవర్గ ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి , ఆలం నరసనాయుడు , జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి , టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కాటప్పగారి రామలింగారెడ్డి

# రథోత్సవం... రమణీయం...! జనసంద్రం మధ్య పార్వతీ పరమేశ్వరుల రథోత్సవం...! మొక్కులు తీర్చుకున్న ఎమ్మెల్యే కాలే యాదయ్య...!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి: నవాబు పేట్ (జనం రిపోర్టర్) :హర హర మహాదేవ శంభో శంకర అంటూ నామస్మరణలతో ఎల్లకొండ గ్రామం పులకించింది. శ్రీ పార్వతీ పరమేశ్వరుల వారోత్సవాలలో భాగంగా సోమవారం వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండలం ఎల్లకొండ గ్రామంలో శ్రీ పార్వతీ పరమేశ్వరుల బ్రహ్మోత్సవాల్లో ప్రధాన ఘట్టమైన పార్వతీ పరమేశ్వరుల దివ్య రథోత్సవాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు.భక్తులు ఓం నమ: శివాయ నమస్కారములు..వేదపండితుల మంత్రోచ్ఛారణలు...డప్పువాయిద్యాల మధ్య శ్రీ పార్వతి పరమేశ్వర రథోత్సవ పర్వం కొనసాగింది.ఉదయం స్వామివారి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఊరేగింపుగా తీసుకువచ్చారు.శ్రీ పార్వతీ పరమేశ్వరులను రథంపై గ్రామంలో హనుమాన్ దేవాలయం నుండి పుర విధులు గుండా దేవాలయం వరకు ఊరేగించారు.రథాన్ని లాగితే అంతా శుభం కలుగుతుందని భక్తుల నమ్మకం అందుకే రథాన్ని లాగేందుకు ప్రతి ఒక్కరు పోటీపడ్డారు.రథోత్సవం చూడడానికి గ్రామస్తులు, బంధువులు,చుట్టుపక్కల గ్రామల ప్రజలు, భక్తులు భారీగా తరలి వచ్చారు.భక్తుల రద్దీతో గ్రామం మొత్తం శివనామ స్మరణంతో మారుమోగింది.రథోత్సవంలో



ఎలాంటి సంఘటనలు చోటుచేసుకోకుండ నవాబ్ పేట ఎస్ఐ కే. అరుణ్ కుమార్ సిబ్బందితో కలిసి బందోబస్తు ఏర్పాటు చేశారు.అనంతరం ఎమ్మెల్యే కాలే యాదయ్య రథోత్సవ కార్యక్రమంలో పాల్గొని భక్తులతో కలిసి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త మండలి పట్లోళ భరత్ రెడ్డి, ఎల్లకొండ గ్రామ మాజీ సర్పంచ్ రావుగారి వెంకట్ రెడ్డి, మండల మార్కెట్ కమిటీ డైరెక్టర్ చాకలి లింగం, కొండల్ యాదవ్,బేగరి గాలయ్య, గోపాల్ రెడ్డి, తిరుపతి రెడ్డి,గ్రామ పెద్దలు,భక్తులు ఎల్లకొండ దేవాలయ ప్రధాన అర్చకులు నాగేశ్వరయ్య స్వామి,బస్వారాజ్ స్వామి,చంద్రశేఖర్ స్వామి



విశ్వశ్వర్ స్వామి,పూర్ణచ్చందర్ స్వామి,నందం స్వామి,సంతోష్ స్వామి,మహేష్ స్వామి, నాగరాజు స్వామి, గంగాధర్ స్వామి,జగదీశ్ స్వామి,శ్రీశైలం స్వామి, ప్రదీప్ కుమార్ స్వామి, చంద్రమౌళి స్వామి,గ్రామస్తులు,భక్తులు,చుట్టుపక్కల గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ విగ్రహ నిర్మాణ పనులను పరిశీలించిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్...



రామగుండం:(జనం రిపోర్టర్) : రామగుండం:మార్చ్ 10. రామగుండం బి పవర్ హౌస్ గడ్డ రాజీవ్ రహదారి సమీపంలో ఉన్న భారీ హనుమాన్ విగ్రహ నిర్మాణ పనులను రామగుండం శాసనసభ్యులు శ్రీ రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ సతీమణి మనాలి ఠాగూర్ పరిశీలించారు. గతంలో ఈ గుట్టపై బయటపడిన హనుమాన్ విగ్రహం సందర్భంగా ఎమ్మెల్యే ఠాగూర్ మక్కాన్ సింగ్- మనాలి దంపతులు 150 ఫీట్ల భారీ విగ్రహ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే దంపతులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు విగ్రహ నిర్మాణ ప్రదేశాన్ని పరిశీలించారు.నిర్మాణం జరుగుతున్న తీరును సదరు కాంట్రాక్టర్ ను అడిగి



తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రామగుండం నియోజకవర్గంలో హనుమంతుని ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు.ఇదే క్రమంలో గుట్టపై బయటపడిన చిన్నపాటి విగ్రహం ప్రదేశంలోనే భారీ విగ్రహం ఏర్పాటు కు రూపకల్పన చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ ప్రాంతానికి అభయాంజనేయస్వామి దీవెనలు ఎల్ల కాలం ఉండాలని, ప్రాంతం అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలని అన్నారు. వీలైనంత త్వరలో విగ్రహ నిర్మాణం పూర్తి చేస్తామని పేర్కొన్నారు. ప్రజలు ఆధ్యాత్మిక చింతనలో ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు ఉన్నారు.

# సావిత్రి భాయి పూలే 128 వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన కందుల ..



పొన్నూరు (జనం రిపోర్టర్) :భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు క్రాంతి జ్యోతి సావిత్రి భాయి పూలే 128 వర్ధంతి ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ఐక్యవేదిక గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు, అఖిల భారత గౌడ సంఘం గుంటూరు జిల్లా యువత అధ్యక్షుడు, తెనాలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నేత, పెదకాకాని మండలం తెలుగుదేశం పార్టీ నేత కందుల వేణు వర్ధన్ ఘనంగా నిర్వహించారు .సోమవారం తెనాలి మరిస్ పేట ఆయన నివాసం వద్ద సావిత్రి భాయి పూలే చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం కందుల వేణు వర్ధన్ మాట్లాడుతూ సావిత్రి భాయి పూలే మహారాష్ట్ర సతారా జిల్లాలో నయాగావ్ అనే గ్రామంలో 1831 జనవరి 3న ఒక రైతు కుటుంబంలో జన్మించారు .సావిత్రి భాయి పూలే 9వ యేట 12 యేండ్ల జ్యోతిరావ్ పూలే 1840లో వివాహమాడారు .నిరక్షరాస్యురాలిగా ఉన్న ఆమెకు భర్త జ్యోతిరావ్ పూలే మొదటి గురువు జ్యోతిరావ్ పూలే ప్రోత్సాహంతోనే ఇంట్లోనే అక్షరాభ్యాసం చేసి విద్యావంతురాలు అయ్యారు .అహ్మద్ నగర్ లో ఉపాధ్యాయ శిక్షణ పొంది 1848 లో భర్త జ్యోతిరావ్ పూలే తో కలిసి క్రింది కులాల బాలికల కోసం పూణేలో మొదటి పాఠశాలను ప్రారంభించారు .1873 లో తన భర్త జ్యోతిరావ్ పూలే తో కలిసి సత్యశోధక్ సమాజ్ ను ప్రారంభించి బాల్యవివాహలకు,మూఢ నమ్మకాలకు, వితంతువు పునర్వివాహల కొరకు అసమాన బ్రాహ్మణ వ్యవస్థకు వ్యతిరేకంగా బలమైన ఉద్యమం నడిపారు. జ్యోతిరావ్ పూలే 1890 నవంబరు 28న మరణించారు .సావిత్రి భాయి పూలే అంతులేని దుఃఖ సాగరంలో మునిగారు. ఈ దుఃఖంలో నుంచే మరో ఆదర్శానికి శ్రీకారం చుట్టారు .తన భర్త జ్యోతిరావ్ పూలే చితికి తానే స్వయంగా నిప్పు పెట్టి కోత్త సంప్రదాయానికి తెరలేపారు .భారతదేశ చరిత్రలో భర్త చితికి భార్య నిప్పు పెట్టిన తోలి సంఘటన ఇది సావిత్రి భాయి పూలే 1897 మార్చి 10 తేదిన ప్లేగు వ్యాధి సోకి మరణించారు .ఇంతటి మహానీయురాలును ప్రతి ఒక్క భారతీయ పౌరుడు స్మరించుకోవాలనీ కందుల వేణు వర్ధన్ పేర్కొన్నారు.

# రమణీయం కమణీయం శ్రీ వేంకటేశ్వరుని కళ్యాణం



రామడుగు(జనం రిపోర్టర్) :రామడుగు మండలం వెదిర గ్రామంలో శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్యన వైభవోపేతంగా జరిగింది. 53వ వార్షికోత్సవ అధ్యయన కళ్యాణం ఉత్సవంలో భాగంగా వేద పారాయణం విష్ణు సహస్రనామార్చన చక్రస్నానం అనంతరం కల్యాణోత్సవం కన్నుల పండుగ కొనసాగింది.. ఈ కళ్యాణోత్సవానికి చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ ఊటుకూరి నరేందర్ రెడ్డి ఎస్ వి జె సి కళాశాల ఊట్కూరి మహిపాల్ రెడ్డి హాజరై స్వామివారిని దర్శించుకున్నారు.. ఈ కళ్యాణోత్సవంలో ఎస్ వి జె సి కళాశాల డైరెక్టర్ వంగల సంతోష్ రెడ్డి,వంగల రమణారెడ్డి దంపతులతో పాటు మరికొంతమంది ఉత్సవంలో పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ ఎంపీటీసీలు మాజీ ప్రజా ప్రతినిధులు మహిళలు భక్తులు గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ సీపీ యువత పోరును విజయవంతం చేద్దాం..




సింగనమల(జనం రిపోర్టర్) : వైఎస్ఆర్సిపి ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చామలూరు రాజగోపాల్ప్రతి నియోజకవర్గం నుంచి బాధిత విద్యార్థులు తరలి రావాలి. జిల్లా పార్టీ విద్యార్థి విభాగం నేతలు బాధ్యత తీసుకోవాలి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్ని వర్గాల ప్రజలను మోసం చేసింది.. ముఖ్యంగా విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టింది.. ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను ఆయా కాలేజీలకు చెల్లించకుండా చేతులు ఎత్తేయడంతో పేద విద్యార్థులు ఫీజులు కట్టలేక.. పరీక్షలు రాయలేక.. ఆత్మహత్యలు చేసుకుంటున్నారు.. ఇవన్నీ కూటమి పార్టీలకు కనిపించవు.. అందుకే ఈ గుడ్డి ప్రభుత్వానికి కనువిప్పు కలిగించేలా మాజీ ముఖ్యమంత్రి, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు ఈనెల 12న జరిగే యువత పోరును విజయవంతం చేయాలని ప్రతి ఒక్కరికీ విజ్ఞప్తి చేస్తున్నా.." అంటూ వైసీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చామలూరు రాజగోపాల్ పిలుపునిచ్చారు. అనంతపురం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద 12వ తేదీన యువతపోరుపై నిరసన వ్యక్తం చేసి కలెక్టర్లకు వినతిపత్రాలు సమర్పించే కార్యక్రమానికి బాధిత విద్యార్థులను పెద్ద ఎత్తున తీసుకురావాలన్నారు. ఆ బాధ్యతలను పార్టీకి అనుబంధమైన విద్యార్థి విభాగం నేతలకి తమవంతు సహకారం అందిస్తానని, విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులను కూడా ఈ యువతపోరులో భాగస్వామ్యం చేయవచ్చని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద ఆ కార్యక్రమం జరుగుతుందని, అనంతపురం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే యువతపోరుకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఆ విషయాన్ని పార్టీలో ప్రతి ఒక్కరు గుర్తుంచుకుని యువతపోరును విజయవంతం చేయడానికి శక్తి వంచన లేకుండా పనిచేయాలని విన్నవించారు

# నందలూరులో రైల్వే ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయాలి..... రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథరెడ్డి

## తిరుపతిలో కొత్త బాలాజీ రైల్వే డివిజన్, విశాఖపట్నంలో సౌత్ కోస్ట్ రైల్వే జోన్ ఏర్పాటు కై వినతి



నందలూరు,(జనం రిపోర్టర్) :అన్నమయ్య జిల్లా నందలూరులో రైల్వే ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీని అలాగే తిరుపతిలో కొత్త బాలాజీ రైల్వే డివిజన్, విశాఖపట్నం లో సౌత్ కోస్ట్ రైల్వే జోన్ ను ఏర్పాటు చేయాలని ఎంపీ (రాజ్యసభ సభ్యులు) మేడా రఘునాథరెడ్డి కోరారు.న్యూ ఢిల్లీ రాజ్యసభ ( పెద్దల సభ )లో రైల్వే బడ్జెట్ పై మేడా రఘునాథ రెడ్డి మాట్లాడుతూ రైళ్లు మరియు స్టేషన్లలో పరిశుభ్రత, ఆహార నాణ్యత మరియు పరిశుభ్రత గురించి ప్రయాణికుల నుంచి ఫిర్యాదులు చాలా వరకు పెరిగాయన్నారు. సాధారణ ప్రజలను పరిగణనలోకి తీసుకోని ప్రీమియం రైళ్లతో సహా ప్రతి రైలుకు “ఆమ్ జనతా” కోసం కనీసం 5 ప్రత్యేక సాధారణ కోచ్లు ఉండాలి. అలాగే విశాఖపట్నంలో సౌత్ కోస్ట్ రైల్వే జోన్ను పూర్తి స్థాయిలో విలీనం చేసి దానిలో పూర్తి స్థాయిలో వాల్టెయిర్ డివిజన్ను విలీనం చేసి, శాశ్వత మౌలిక సదుపాయాలు కల్పించే వరకు దాని నిర్వహణకు సరిపడా సిబ్బందిని కేటాయించాలని కోరారు.ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన తిరుమల, పవిత్ర బాలాజీ ఆలయానికి భారీ సంఖ్యలో భక్తులు తరలివస్తున్న దృష్ట్యా ప్రయాణికుల రద్దీని విస్తృతంగా అభివృద్ధి చేసేందుకు అవకాశం ఉన్నందున, దక్షిణ కోస్తా రైల్వే జోన్లో తిరుపతిలో కొత్త బాలాజీ రైల్వే డివిజన్ ను ఏర్పాటు చేయాలని, దానిని ప్రపంచ స్థాయి రైల్వే స్టేషన్గా అభివృద్ధి చేస్తే దానివల్ల డిపార్ట్మెంట్కు ఆదాయం కూడా పెరిగే అవకాశం ఉందన్నారు.అలాగే నందలూరులో రైల్వే శాఖకు సంబంధించి లోకో షెడ్తో ముఖ్యమైన ఇంటర్ఛేంజ్ జంక్షన్గా పనిచేసిన 300-400 ఎకరాల ఖాళీ భూమిని సముచితమైన రీతిలో వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని, ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీని స్థాపించడానికి అన్ని వసతులు కలవన్నారు. అలాగే అనేక అంశాలపై సాధ్యమైనంత త్వరలో పూర్తి చేయాలని రాజ్యసభ ప్రసంగంలో విన్నవించారు.

# పోలీసు స్టేషన్ చేరిన పదవ తరగతి ప్రశ్న పత్రాలు



నందలూరు, (జనం రిపోర్టర్) :ఈ నెల 17 వ తేది నుండి 31 వ తేది వరకు జరిగే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు సంబంధించిన సెట్ 1 ప్రశ్న పత్రాలు సోమవారం రోజు నందలూరు పోలీసు స్టేషన్ కు చేరడంతో సంబంధిత అధికారులు వాటిని సరిచూసుకుని భద్రపరచినట్లు రూట్ ఆఫీసర్లు రఘునాథ రాజు,ఆనంతకృష్ణ, కష్టోడియన్లు షేక్ రౌఫ్ బాష,దండు సుబ్బారెడ్డితెలిపారు. మంగళవారం సెట్ 2 ప్రశ్న పత్రాలు వస్తాయని కావున నందలూరు మండలంలోని 5 పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్, డిపార్టుమెంటు అధికారులు పోలీసు స్టేషన్ దగ్గరకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్లు ఎం.శివరామ్ ప్రసాద్, సుచరిత,మాధవీలత, కె.బబిత,డిపార్ట్ మెంటు అధికారులు వెంకటయ్య,హరినాథ్, స్వర్ణలత,శివ ప్రసాద్ గౌడ్, నాన్ టీచింగ్ సిబ్బంది నాగార్జున, ముస్తకీ బాష, జాకీర్ హుస్సేన్, స్టేషన్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తాం.....

అంతర్గాం మండలం మద్దిర్యాల గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లకు శ్రీకారం...-ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్..



రామగుండం:(జనం రిపోర్టర్) :రామగుండం:మార్చ్ 10. అంతర్గాం మండలం మద్దిర్యాల గ్రామాలల్లో సోమవారం నూతన ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోసి భూమి పూజ నిర్వహించి, స్థానిక నాయకులతో కలిసి ఇండ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టిన రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాగూర్...ఈ సందర్భంగా గౌరవ ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మాట్లాడుతూ...మొదటి విడుతగా అంతర్గాం మండలం మద్దిర్యాల గ్రామాలల్లో ఇందిరమ్మ ఇండ్లకు శ్రీకారం చుట్టడం జరిగిందని చెప్పారు. త్వరలోనే రామగుండం నియోజకవర్గంలోని అన్ని



గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను ప్రారంభిస్తామని తెలిపారు. వచ్చే నాలుగేళ్లలో నియోజకవర్గానికి 14 వేల ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేసే అవకాశం ఉందని, ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో భాగంగా అర్హులైన పేదలకు ఇండ్లను, అలాగే వివిధ సంక్షేమ పథకాలను అందజేస్తున్నట్టు తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు మంజూరి కోసం కానీ, బిల్లుల కోసం కానీ దళారులను ఆశ్రయించవద్దని, ఎవరికి కూడా నయాపైసా ఇవ్వవద్దని ఎమ్మెల్యే సూచించారు. లబ్ధిదారుల పట్ల పూర్తి పారదర్శకంగా, అవినీతికి తావు లేకుండా ప్రభుత్వం, అధికారులు వ్యవహరిస్తారని స్పష్టం చేశారు. గతంలో బీ.ఆర్.ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు తరుగు పేరిట ఒక క్వింటాలుకు 8 నుంచి 12 కిలోలు కట్ చేసి, రైతన్నలను నిలువుదోపిడీ చేశారని, కానీ మన ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తాను శాసనసభ్యులు ఎన్నికైన తరువాత రైతన్నల పంటలో గింజ తరుగు లేకుండా చేసి రైతన్నలకు లాభం చేకూరుస్తున్నామని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ,ఎం ఆర్ ఓ , ఎంపీవో అధికారులు, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## 'యువత పోరు'
## పోస్టర్లు ఆవిష్కరణ చేసిన వైఎస్ఆర్సిపి నాయకులు



మడకశిర (జనం రిపోర్టర్) :మడకశిర పట్టణం వైఎస్ఆర్ సర్కిల్ నందు ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి యువత పోరు'పోస్టర్లు ఆవిష్కరించిన అనంతరం వైయస్సార్సీపి సమన్వయకర్త ఈరలక్కప్ప మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో మోసపోతున్న విద్యార్థులు,యువతకు తోడుగా వైఎస్ఆర్సీపీ నిలుస్తుంది యువత పోరు' ర్యాలీ ప్రారంభం శ్రీ సత్యసాయి జిల్లా వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయం నుంచి కలెక్టరేట్‌కు చేరుకుని జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తాం.విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, నిరుద్యోగ యువత పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ ప్రభుత్వం చేస్తున్న మోసంపై గళం విప్పుదాం రాష్ట్రంలో టీడీపీ, బీజేపీ, జనసేన కలిసి కూటమి ప్రభుత్వం ఏర్పడి 9 నెలలైంది. ఇప్పటి వరకు ఒక్క హామీని కూడా అమలు చేయలేదు ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌లోనూ సరైన కేటాయింపులు చేయలేదు చంద్రబాబు రాష్ట్ర ప్రజలను దారుణంగా మోసం చేశారు వైయస్ రాజశేఖరరెడ్డి సీఎంగా ఉన్నప్పుడు ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని తెచ్చారు. ఈ పథకం ద్వారా ఎంతో మంది పేదలు ఉన్నత చదువులు అభ్యసించారు డాక్టర్లు, ఇంజినీర్లుగా స్థిరపడ్డారు వైయస్ జగన్ సీఎం అయ్యాక మరో అడుగు ముందుకు వేసి వసతిదీవెన పథకం కింద హాస్టల్ ఖర్చులు అందజేశారు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకానికి తూట్లు పొడుస్తోంది తక్షణం రూ.4,600 కోట్ల బకాయిలు చెల్లించాలి. ఫీజుల కోసం కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులపై ఒత్తిడి తెస్తున్నారు ఎన్నికల్లో రూ.3 వేల రూపాయలు నిరుద్యోగ భృతి, 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారు కానీ బడ్జెట్‌లో ఎక్కడా దీని ప్రస్తావన లేదు వైయస్ జగన్ పాలనలో 17 మెడికల్ కాలేజీలకు శ్రీకారం చుడితే ఈ ప్రభుత్వం వాటిని ప్రైవేట్ పరం చేయడానికి సిద్ధమవుతోంది. కూటమి ప్రభుత్వ చర్యలను నిరసిస్తూ చేస్తున్న 'యువత పోరు'లో అందరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి సమన్వయకర్త ఈరలకప్ప తో పాటు రాష్ట్ర వక్కలిగా కమిటీ చైర్మన్ రంగే గౌడ్,జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు జమ్మనపల్లి నరసింహమూర్తి,బీసీ సెల్ జనరల్ సెక్రెటరీ సత్యనారాయణ,మండల కన్వీనర్ రామిరెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ రామచంద్ర రెడ్డి, కౌన్సిలర్ల విక్రమ్ ఆన్సర్ ఫక్రుద్దీన్ సర్పంచులు కదిరేపల్లి నరసింహమూర్తి కరియన్న,రంగనాథ్,ఎంపీటీసీలు నరసింహమూర్తి మెలవాయి రామచంద్రప్ప సీనియర్ నాయకులు తిమ్మప్ప నాగభూషణ్ రెడ్డి,బాలకృష్ణారెడ్డి,కురుబ శేషాద్రి,రంగనాథ్ లక్ష్మీ నరసింహ,అంజలి,తిప్పేస్వామి,హరిప్రసాద్ వజ్రపాలెం మాజీ డీలర్ రెడ్డి , మారుతి,తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు

## అక్రమ ఇసుక రవాణా చేస్తున్న 5 ట్రాక్టర్లు సీజ్



మొగల్తూరు (జనం రిపోర్టర్) :మండలంలో ఏ విధమైన అనుమతులు లేకుండా అక్రమ రవాణా చేస్తున్న 5 ఇసుక ట్రాక్టర్లను, ప్రోక్లైన్లు సోమవారం సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు మొగల్తూరు ఎస్సై జి వాసు తెలిపారు.

# : జడ్డంగిలో జనసేన పార్టీ విస్తృత స్థాయి సమావేశం



రాజవొమ్మంగి, (జనం రిపోర్టర్) :అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల పరిధిలోని జడ్డంగి శివాలయం వద్ద సోమవారం జనసేన పార్టీ మండల అధ్యక్షులు బొదిరెడ్డి త్రిమూర్తులు అధ్యక్షతన పార్టీ కేడర్, కార్యకర్తలతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో జరగబోయే జనసేన పార్టీ ఆవిర్భావం రోజున చేయాల్సిన కార్యక్రమాలపై చర్చించారు జనసేన పార్టీ నాయకులు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు మండలంలో పార్టీ నాయకులు ఎటువంటి భేదాభిప్రాయాలు లేకుండా పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉండాలని సూచించారు ఈ కార్యక్రమంలో బొలిశెట్టి సత్యనారాయణ,ప్రసంగి ఆదినారాయణ,కుర్ల రాజశేఖర్ రెడ్డి, కాకి స్వామి,బొదిరెడ్డి త్రిమూర్తులు,గుర్రం సాయి,పల్లా వెంకట సత్య అప్పారావు,కొచ్చా లోకేష్,బొదిరెడ్డి రాజు,పాతర సీతామహాలక్ష్మి,పోకల మల్లికాసులు,గోకురుబోయిన అరుణ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

## దొంగలు చిక్కరు దొరకరు..
## దొంగలు దర్జాగా తిని తిరుగుతూనే ఉంటారు.
## బాధితులను పట్టించుకునే రక్షకభటులు, అధికారులే లేరా?

శింగనమల నియోజకవర్గం /నార్పల (జనం రిపోర్టర్) : నా పేరు . సునిత. రామయ్య.. మాది ఉద్దిబావి చేనువీధి.. నార్పల మండలం. మా ఇంట్లో పట్టపగలే దొంగతనం 25/8/2024 వ తేదీన జరిగింది. దీని గురించి ఇంతవరకు నేను నార్పల పోలీస్ స్టేషన్ కి ఎన్నోసార్లు.. గ్రీవెన్స్ డే మరియు ఎస్పీ ఆఫీస్ కి నాలుగుసార్లు వెళ్లడం జరిగింది. కానీ ఫలితం శూన్యం. ఎందుకంటే మేము వెళ్తున్న గ్రీవెన్స్ కానీ, ఎస్పి ఆఫీస్ కి గాని అర్జీ ఇచ్చాను. దానికి ప్రతిస్పందనగా నార్పల పోలీస్ స్టేషన్ నుంచి ఎఫ్ఐఆర్ నమోదు చేశాము, దొంగలను వెతికే పనిలో ఉన్నాము అని సమాధానం పోలీసుల నుంచి వస్తుంది అంతే కానీ అంతకుమించి అరంగులం కూడా కేసు ముందుకు పోలేదని నాకు తెలుస్తోంది. అది ఏ కారణం వల్లనో మాకు తెలియ%ా

## జిల్లా కేంద్రాల అభివృద్ధికి రూ.14,034 కోట్లు నిధులు
## ఇంటిగ్రేటెడ్ కలెక్టర్ కార్యాలయాలు నిర్మిస్తాం
### ఆశాస్త్రీయమైన జిల్లాల విభజనతో ప్రాంతీయ విభేదాలు
### గత పాలకుల అనాలోచిత నిర్ణయాలతో ప్రజల అవస్థలు

రేపల్లె (జనం రిపోర్టర్) :జిల్లా కేంద్రాలలో ఇంటిగ్రేటెడ్ కలెక్టర్ కాంప్లెక్స్ ల నిర్మాణాన్ని చేపట్టి, జిల్లాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించినట్లు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం జరిగిన శాసనసభ సమావేశాలలో గౌరవ సభ్యులు కూన రవి, విజయ్, శ్రీధర్ రెడ్డి సూచనల మేరకు జిల్లా కేంద్రాల అభివృద్ధిపై మంత్రి మాట్లాడారు. 2014 జూన్ 2న రాష్ట్ర విభజన జరిగిన నేపథ్యంలో 13 జిల్లాలతో నవ్యాంధ్ర ప్రదేశ్ ఏర్పడిందన్నారు. 2019లో అధికారంలోనికి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలు, మహిళల సమస్యలు, పిఆర్సి కి సంబంధించిన అంశాలు, రాష్ట్రానికి ప్రత్యేక హోదా, తదితర అంశాలను పక్కదారి పట్టించడానికి అనాలోచితంగా జిల్లాల విభజన చేసిందని ఆరోపించారు. జిల్లాల విభజనతో ప్రాంతాల మధ్య విభేదాలు సృష్టించాలని ఏకైకలక్షంతో ఆలోచించకుండా విభజన చేశారని మండిపడ్డారు. అప్పట్లో ప్రతి జిల్లా కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ కాంప్లెక్స్ లు నిర్మిస్తామని ఆర్భాటంగా ప్రకటించిన గత ప్రభుత్వం ఆచరణలో మాత్రం సొంత పార్టీ కార్యాలయాలు కట్టుకున్నారని విమర్శించారు. ఇంటిగ్రేటెడ్ కలెక్టర్ కాంప్లెక్స్ ల నిర్మాణానికి అప్పట్లో ప్రతిపాదనలు చేసిన మాట వాస్తవమే అన్నారు. కాంప్లెక్స్ గ్రౌండ్ ఫ్లోర్ ను 83,177 చదరపు అడుగుల విస్తీర్ణంలో ను, మొదటి అంతస్తును 64, 521 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించాలని తాత్కాలిక డిజైన్లు కూడా రూపొందించారని చెప్పారు. ప్రతి కాంప్లెక్ రూ .100 కోట్ల రూపాయల నిధులతో 2,20,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మిస్తామని పరిపాలన పరమైన అనుమతులు కూడా తీసుకున్నారని చెప్పారు. అయితే ప్రభుత్వ భూములను తిరుపతి జిల్లా ఎన్టీఆర్ జిల్లా, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా బాపట్ల జిల్లాలో తప్ప అన్ని చోట్ల సేకరించారని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి తన అవినీతి, అక్రమాలతో ఇంటిగ్రేటెడ్ కలెక్టర్ కాంప్లెక్స్ లను నిర్మించకుండా సొంత పార్టీ కార్యాలయాలను నిర్మించారని చెప్పారు. 2024-2025 ప్రత్యేక కేంద్ర సాయంతో రూ.14034 కోట్ల రూపాయల మూలదని పెట్టుబడి నిధుల క్రింద ఇంటిగ్రేటెడ్ కలెక్టర్ కాంప్లెక్సులు, ఆర్డిఓ కార్యాలయాలు, అవసరమైన చోట తహసిల్దార్ కార్యాలయాలు నిర్మిస్తామని చెప్పారు. ఓకే కాంప్లెక్స్ లో అన్ని జిల్లా అధికారుల కార్యాలయాలు నిర్మించే దిశగా ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగా ఉన్నందున దాతల సహాయంతో నిర్మాణాలు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. దాతల నుండి నిధులు ఎలా సేకరించాలి, ఎలా ఖర్చు పెట్టాలనే అంశాలపై అధికారులు అధ్యయనం చేస్తున్నారని వివరించారు. జిల్లాల విభజనలో గత ప్రభుత్వంలో చోటుచేసుకున్న లోపాలను సవరించి, అందరికీ ఆమోదయోగ్యమైన సవరణలు చేస్తామని తెలిపారు.

## ఎల్లకొండ గ్రామ పార్వతి పరమేశ్వరుల వార్షికోత్సవాలు సందర్భంగా విగ్నేశ్వర భారత్ సిమెంట్ కంపెనీ మంచినీటి సరఫరా..!!
## విగ్నేశ్వర ట్రేడర్స్ మైతబ్ ఖాన్ గూడ ఉచితంగా మంచినిది సరఫరా..!!
## చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య ఆధ్వర్యంలో..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి : నవాబుపేట్ (జనం రిపోర్టర్) : నవాబుపేట మండల పరిధిలోని ఎల్లకొండ గ్రామంలో ఐదవ తేదీ నుండి 12వ తేదీ వరకు జాతర ఉత్సవాలు జరుగుతున్న సందర్భంగా చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ వివిధ గ్రామాల నుండి అధిక సంఖ్యలో ప్రజలు హాజరవుతున్న సందర్భంగా



పార్వతి పరమేశ్వరుల జాతర ఉత్సవాలను భాగంగా పూజలు నిర్వహించి వారి మొక్కులు తీర్చుకున్నారు. గత వారం రోజుల నుండి జరుగుతున్న జాతర శుభ సందర్భంగా ఎండాకాలము ఉన్న సందర్భంగా ప్రజలు త్రాగడానికి నీరుతో ఎంతో ఉపయోగపడుతుందని వారికున్న ఆదేశాల మేరకు ప్రజలకు అన్నదానం కన్నా తాగడానికి నీరు చాలు అనుకున్న సందర్భంగా విఘ్నేశ్వర ట్రేడర్స్ మైతబ్ ఖాన్ గూడ కే గోపాల్ , కే శంకర్ కే శ్రీకాంత్ కే నవీన్ ఆధ్వర్యంలో పార్వతి పరమేశ్వర జాతర ఉత్సవాలు సందర్భంగా మంచినీటిని ఉచితంగా సరఫరా చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ రావు గారి వెంకట్ రెడ్డి, మండల మార్కెట్ కమిటీ డైరెక్టర్ చాకలి లింగం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# శతాబ్ది ఉత్సవాలకు సిద్ధం కావాలి సిపిఐ జిల్లా కార్యదర్శివిజయ రాములు



వనపర్తి జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్) :వనపర్తి జిల్లా కేంద్రంలో సిపిఐ శతాబ్ది ఉత్సవాలు మార్చి 23న జరగనున్నాయని పార్టీ క్యాడర్లు సిద్ధం కావాలని జిల్లా కార్యదర్శి విజయరాములు పిలుపునిచ్చారు. సోమవారం సిపిఐ కార్యాలయంలో కే శ్రీరామ్ అధ్యక్షతన జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. సిపిఐ 1925 డిసెంబర్ 25న కాన్పూర్లో ఆవిర్భవించిందని 19 24 డిసెంబర్ 25 నాటికి వందేళ్లలోకి అడుగుపెట్టిందన్నారు. 1926 డిసెంబర్ 25 వరకు ఏడాది పాటు శతాబ్ది ఉత్సవాలను జరిపేందుకు నిర్ణయించిందన్నారు. అందులో భాగంగా మార్చి 23న వనపర్తి దాచా లక్ష్మయ్య ఫంక్షన్ హాల్ లో బహిరంగ సభ అంతకుముందు పట్టణంలో ర్యాలీ జరుగుతుందనిముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, శాసనసభ పక్ష కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జాతీయ కార్యదర్శి చాడ వెంకటరెడ్డి పాల్గొంటారన్నారు. గ్రామ మండల జిల్లా స్థాయిలో సమావేశాలు నిర్వహించాలన్నారు. వందేళ్ళ పోరాట చరిత్రను పార్టీ కార్యకర్తలకు వివరించి సభకు తరలి వచ్చేందుకు సిద్ధం చేయాలన్నారు. స్థానిక సమస్యలను గుర్తించి పరిష్కారానికి పోరాట కార్యక్రమం రూపొందించాలన్నారు. గతంతో పోలిస్తే సభ్యత్వం పెరిగిందన్నారు.ఎమ్మెల్సీ సీటు తో సిపిఐ బలం బాధ్యత పెరిగింది.అసెంబ్లీ ఎన్నికల ఒప్పందంలో భాగంగా సిపిఐ కి కాంగ్రెస్ ఎమ్మెల్యే సీటును కేటాయించడంతో చట్టసభల్లో మన బలం, బాధ్యత పెరిగిందన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కొత్తగూడెం నుంచి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ఒక్కరు ఎమ్మెల్యేగా గెలిచి తెలంగాణ లో అన్ని వర్గాల ప్రజల గొంతును అసెంబ్లీలో గెలిపిస్తూ సమర్థవంతమైన పాత్ర పోషిస్తున్నారు అన్నారు. ఎమ్మెల్సీ సీటు కేటాయించడం కూనమనేనికి తోడు ఎమ్మెల్సీ కూడా తోడైతే చట్టసభల్లో రెట్టింపు బలం పెరుగుతుందని, ప్రజా సమస్యలపై పోరాటానికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఒప్పందం మేరకు సిపిఐ కి ఒక ఎమ్మెల్సీ సీటు కాంగ్రెస్ కేటాయించటం హర్షనీయమన్నారు. హామీ మేరకు మరో ఎమ్మెల్సీ సీట్లు కూడా ఇవ్వాలన్నారు. ఎమ్మెల్సీ సీటుకు బలహీన వర్గాల నేత నెల్లికంటి సత్యం ను ఎంపిక చేయటం సంతోషకరమన్నారు. నెల్లికంటి సత్యం కు సిపిఐ జిల్లా కమిటీ అభినందనలు శుభాకాంక్షలు తెలియజేసింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కళావతమ్మ, శ్రీరామ్, జె. చంద్రయ్య, రమేష్, భాస్కర్, రాబర్ట్, మోష, అబ్రహం, నరసింహయ్య శెట్టి, శ్రీహరి, డంగు కుర్మయ్య, మశప్ప తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి అమ్మాయి పెళ్ళికి బహు కరుణ...
## -అండగా నిలిచిన శ్రీ సీతారామ సేవా సమితి...



రామగుండం:(జనం రిపోర్టర్) :రామగుండం: మార్చి 10.పేదింటి అమ్మాయి పెళ్లికి శ్రీ సీతారామ సేవా సమితి సభ్యులు అండగా నిలిచారు. దాతల సహకారంతో రూ.40 వేల విలువైన కానుకలను అందజేసి ఆ తల్లిదండ్రులకు భరోసా కల్పించారు. అందరికీ స్ఫూర్తిగా నిలిచారు. రామగుండం ఎన్ టి పి సి అన్నపూర్ణ కాలనీకి చెందిన తాళ్లపల్లి జోగయ్య - జయ దంపతులకు ముగ్గురు ఆడపిల్లలు. కూలి నాలి పని చేసుకుని పిల్లలను చదివించారు. పెద్దమ్మాయి కరుణ ఇంటర్ పూర్తి చేసింది. ఈనెల 12వ. తేదీన యువతి కరుణ వివాహం నిశ్చయమైంది. హైదరాబాద్ కు చెందిన యువకుడు ఆ అమ్మాయిని ఎలాంటి కట్నం కానుకలు లేకుండానే పెళ్లి చేసుకోవడానికి ముందుకు వచ్చాడు. అమ్మాయిని అత్తింటికి ఒట్టి చేతులతో పంపించలేక , పెళ్లి వేడుక ఎలా గట్టెక్కుతుందో నిన్న దిగులుతో ఆ తల్లిదండ్రుల దీనస్థితిని తెలుసుకొని, శ్రీ సీతారామ సేవా సమితి అధ్యక్షురాలు గోలివాడ చంద్రకళ స్పందించి, మేమున్నామని మీకేం కాదని ముందుకు వచ్చారు. అమ్మాయి పెళ్లి కోసం దాతల సహాయం అర్థించారు. ఇదివరకే మహిళ కిట్టి సభ్యులు రూ.20 వేలు అందించగా వాటితో పట్టు బట్టలు, బోళ్లు కొనుగోలు చేసి అమ్మాయి తల్లిదండ్రులకు అందజేశారు. ఇంకా దాతలు ముందుకు రావడంతో సోమవారం రూ.40 వేలతో మంచం, బీరువా, డ్రెస్సింగ్ టేబుల్, ఇతరత్రా సామాగ్రిని కొనుగోలు చేసి సోమవారం అమ్మాయికి అందజేశారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. ఇంతటి పుణ్యకార్యంకు సహకరించిన దాతలకు సీతారామ సేవా సమితి తరపున చంద్రకళ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ఫౌండేషన్ సభ్యులు ఐత శివకుమార్, కంది సుజాత తదితరులు పాల్గొన్నారు.

## సాంప్రదాయ చేతివృత్తుల వారు ఆర్థికంగా మరింత స్థిరపడేందుకు పీఎం విశ్వకర్మ పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని

జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ అధికారులకు సూచించారు..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్) :సోమవారం కలెక్టరేటులోని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఛాంబర్ లో విశ్వకర్మ వృత్తులపై ఆధారపడ్డ కుటుంబాలను ఆదుకునే దిశగా కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ప్రధానమంత్రి స్వానిధి పథకం అమలు, పురోగతిపై వివిధ శాఖల అధికారులు, పథకం అమలు కమిటీ సభ్యులతో అదనపు కలెక్టర్ సుధీర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ... విశ్వకర్మ వృత్తులపై ఆధారపడ్డ కుటుంబాలు ఆర్థికంగా ఎదగడానికి అధికారులు తోడ్పాటునందించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం కుమ్మరి, కమ్మరి, వడ్రంగి, కంసాలి, చాకలి, మంగలి, ఉప్పరి తదితర 18 రకాల చేతివృత్తుల వారు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు లబ్ధి చేకూర్చే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన అధికారులకు సూచించారు. సి.ఎస్.సి కేంద్రాల ద్వారా విశ్వకర్మ చేతి వృత్తుల వారు దరఖాస్తులు చేసుకునే విధంగా అదేవిధంగా అధికంగా పథకాన్ని సద్వినియోగం చేసుకునే విధంగా వారిలో అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. రుణాల కోసం ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. చేతి వృత్తులపై ఆధారపడే కుటుంబాలకు వివిధ వృత్తుల్లో శిక్షణ పొందేందుకు ప్రోత్సహించాలని ఆయన అధికారులకు సూచించారు.ఈ సమీక్షా సమావేశంలో డిఆర్డిఓ శ్రీనివాస్, పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ మహేశ్వర్, జిల్లా పంచాయతీ అధికారి జయసుధ, డిబిసిడిఓ కే ఉపేందర్, మెప్మా పిడి రవికుమార్, మున్సిపల్ కమిషనర్లు జాకీర్ అహ్మద్, వెంకటయ్య, ఎస్సీ కార్పొరేషన్, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

